

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా





సంపుటి - 07 | సంచిక 117 | ఎడిటర్ : బరిగెల శివ | శనివారం 28, మార్చి 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


- ఒక్కరోజు భక్తి ఊరంతా పండుగ ?
- దేవుని పేరును వాడుకుంటూ దాడులు చేయడం సబబేనా
- ఎవరి దేవుడు వాళ్లకు గొప్ప అయినప్పుడు ఇతరులపై దాడులు ఎందుకు చేయాలి
- నాయకులంతా భక్తి పరవశకులై పోతున్నారు
- దేవున్ని కూడా రాజకీయంలో వాడుకోవడానికి వదలటంలేరు
- మనసులో ఒకటి పెట్టుకొని పైకి నటించడం దైవభక్తి కాదు
- దేవుని పేరున దాడులు చేయించేదెవరు
- ఎంపీలు ఒక్కరూ భద్రాద్రి, శ్రీరాముని దర్శించిన దాఖలాలు లేవు
- ఎన్నికలు అనగానే హిందూ మతాన్ని ముందట పెట్టి పబ్బం కడుక్కుంటున్నారు
- నిజమైన దైవభక్తి ప్రాణాలు పోస్తుంది కానీ ప్రాణాలు తీయదు
- డాక్టర్ బరిగెల శివ




# భక్తి శ్రద్ధలతో.. బోలెడు దాడులు !




హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

దేశంలో ప్రజల జీవన విధానం కన్నా భక్తి మార్గాలపై శ్రద్దలు పెరిగిపోతున్నాయని డాక్టర్ బరిగెల శివ పేర్కొన్నారు.శ్రీరామనవమి సందర్భంగా దేశంలో ఏ రామ మందిరంలో చూసిన భక్తుల పూజలు కిటకిటలాడాయని అభినందించారు.దేశమంతా పండుగ వాతావరణం అలుముకుందని ఏ మందిరంలో చూసిన వందలాదిమంది వేలాదిమంది భక్తులు పూజల్లో పాల్గొన్నారని అభినందించారు.ఏ రాష్ట్రంలో చూసిన మతాన్ని ప్రేరేపించే రాజకీయ నాయకులు ఒక్కరు కూడా భద్రాద్రి రామున్ని దర్శించిన దాఖలాలు లేవని గుర్తు చేశారు.దీన్ని బట్టి చూస్తే కేవలం రాజకీయ స్వార్థం కోసమే అన్ని రాష్ట్రాల్లో కొంతమంది వ్యక్తులను ప్రేరేపిస్తూ ఎన్నికల సందర్భాల్లో మతం అనే పదాన్ని ప్రజలపై రుద్ది దుర్బుద్ధి కలిగిన ఆలోచనతో రాజకీయాల్లో గట్టెక్కుతున్నారన్నది స్పష్టంగా కనిపిస్తుంది అన్నారు.దైవభక్తి అనేది కొన్ని రోజుల పరిమితులుగా కొన్ని వారాల పరిమితులుగా కొన్ని నెలల పరిమితులుగా కొన్ని సంవత్సరాల పరిమితులుగా ఉండకూడదని తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు.ఏ వ్యక్తికైనా దైవభక్తి విశ్వాసంతో కూడినదని అలాంటిది భక్తి రూపంలో దేవుణ్ణి విశ్వసించే ముందు హృదయాన్ని శుద్ధిపరుచుకుంటూ ఆరాధ్య దేవుళ్లను ఆరాధించుకోవాల్సి ఉంటుందని గుర్తు చేశారు.దేశంలో ఎక్కడ లేని విధంగా మతాలు రెచ్చగొట్టబడుతున్నాయి అంటే దానికి కారణం కేవలం రాజకీయ స్వలాభమేనని తెలిపారు.కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడవసారి అధికారంలోనికి వచ్చి గెలిచాక ఆర్ఎస్ఎస్ అనే ప్రైవేట్ సంస్థ దేశభక్తి పేరుమీద దేశ ప్రజలపై ఒక్కసారిగా విరుచుకుపడిందని దేశంలో విద్వాంశకరమైన అలజడులు అల్లర్లు దాడులు సృష్టిస్తూ ప్రేరేపితమైన మతసంఘాలను తయారు చేస్తూ గుంపులు గుంపులుగా ఇతర మతాలపై దాడులు చేయిస్తుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో నైతే క్రైస్తవుల మందిరాల్లోనికి చొరబడి ప్రార్థన స్థలాలను అస్తవ్యస్తం చేస్తూ పోలీసుల ముందే దాడులు చేస్తూ మారణాయుధారులతో ప్రాణాలు తీస్తూ విచ్చలవిడిగా రెచ్చిపోతుంటే ప్రజాస్వామ్యం

- మిగతా 2లో..

## కాంగ్రెస్‌లో కష్టకాలం

### కడపటి వరకూ నిలిచిన వారికి న్యాయం జరుగుతుందా?

హైదారబాద్, జై భీమ్ న్యూస్

రాజకీయాల్లో నమ్మకం ఒక విలువ. ఆ విలువను కాపాడటానికి కొందరు జీవితాలను అర్పిస్తారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత అదే నమ్మకం పరీక్షకు గురవడం కొత్త విషయం కాదు. ప్రస్తుతం తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో చోటుచేసుకుంటున్న పరిణామాలు కూడా అలాంటి ప్రశ్నలనే లేవనెత్తుతున్నాయి. గులాబీ తుఫాను ఉద్ధృతంగా వీచిన కాలంలో... పార్టీ బలహీనంగా ఉన్న రోజుల్లో... వెనక్కి తగ్గకుండా కాంగ్రెస్ జెండాను మోసిన వారు ఎవరు? అసెంబ్లీ ఎన్నికలకు ముందు అత్యంత క్లిష్ట సమయంలో పార్టీకి తోడుగా నిలిచిన వారు ఎవరు? ఈ ప్రశ్నలకు సమాధానాలు తెలుసుకోవడానికి కాంగ్రెస్ అధిష్టానం

- మిగతా 2లో..



## సార్లూ.... మాకు సాయం చేయండి




డీన్స్ ,స్టాండింగ్ కమిటీ,మనస్ఫూర్తిగా అంగీకరించారు
రాష్ట్ర ప్రభుత్వం కరుణించిన ఇంత రాద్ధాంతం ఎందుకు
పాలకమండలి సభ్యులు మా సమస్యకు పరిష్కారం చూపాలి
సంవత్సరాలుగా కాలయాపనమానసిక ఒత్తిళ్లకు దారితీస్తుంది
కమిటీ పేరు చెప్పి మా ప్రాణాలు తోడేస్తారా
కేయూలో అసాధ్యమైన పనులన్నీ సాధ్యమైపోతున్నాయి
మా జీవితాలతో రాజకీయ చెలగాటలాడుతున్న సార్లు ఎవరు
వీసీ రిజిస్ట్రార్లను తప్పుదోవ పట్టిస్తున్న పెద్దమనుషులు ఎవరు
డిసెంబర్‌లో సానుకూల సంకేతాలు... మార్చిలో మౌనం ఎందుకు?
ఇకనైనా మాకు న్యాయం చేయండి మా జీవితాలను ఆగం చేయకండి
ఉన్నతమైన పరిజ్ఞానం కలిగిన వీసీని పక్కదారి పట్టిస్తున్న సార్లు
కాకతీయ విశ్వవిద్యాలయంలో పిహెచ్డి. ప్రవేశాలపై పెరుగుతున్న సందేహాలు

7

## భద్రాచలంలో ఘనంగా సీతారాముల కళ్యాణం

పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం రేవంత్ రెడ్డి దంపతులు

2



## కోల్‌కతాలో సంచలనం

### ఫేస్‌బుక్ స్నేహం... ప్రాణం తీసింది



కోల్కత్తా (జై భీమ్ న్యూస్)

కోల్కత్తా నగరంలోని గరియా మహామాయా తల ప్రాంతంలో దారుణ ఘటన చోటుచేసుకుంది. అందాన్ని తీర్చిదిద్దే బ్యూటీ పార్లర్‌లో రక్తపాతం చోటుచేసుకోవడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. రూపబాని దాస్ (50) అనే మహిళ తన సొంత బ్యూటీ పార్లర్‌ను నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నారు. కొన్నేళ్ల క్రితం ఆమెకు పంకజ్ (44) అనే వ్యక్తితో ఫేస్‌బుక్ ద్వారా పరిచయం ఏర్పడింది. మొదట స్నేహంగా మొదలైన ఈ పరిచయం కాలక్రమేణా విభేదాలకు దారితీసింది. మంగళవారం మధ్యాహ్నం సుమారు 12 గంటల సమయంలో పంకజ్ నేరుగా పార్లర్‌లోకి ప్రవేశించి, రూపబాని దాస్‌తో తీవ్ర వాగ్వాదానికి దిగాడు. ఆవేశంలో తన వెంట తెచ్చుకున్న పదునైన ఆయుధంతో ఆమె గొంతు కోసి హత్య చేశాడు. హత్య అనంతరం బయటకు వచ్చిన పంకజ్, తాను చేసిన ఘోరానికి వెంటనే ముగింపు పలుకుతూ తన గొంతు తానే కోసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ దృశ్యం అక్కడికక్కడే భయానక వాతావరణాన్ని సృష్టించింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని రెండు మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. వారి మధ్య వ్యక్తిగత విభేదాలే ఈ దారుణానికి కారణమని ప్రాథమిక విచారణలో వెల్లడైంది. సోషల్ మీడియా పరిచయాలు ఎంత ప్రమాదకరంగా మారవచ్చో ఈ ఘటన మరోసారి స్పష్టంచేసింది. అపరిచితులతో స్నేహం పెంచుకునే ముందు జాగ్రత్తలు తప్పనిసరి అని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

జై భీమ్ POWER OF PEOPLE

# కాంగ్రెస్‌లో కష్టకాలం

**కడపటి వరకూ నిలిచిన వారికి న్యాయం జరుగుతుందా?**

మొదటి పేజీ తరువాయి

అంతర్గత సమాచార సేకరణలో నిమగ్నమైందనే వార్తలు వినిపిస్తున్నాయి. నామినేటెడ్ పదవుల కేటాయింపు సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో, పార్టీ కోసం అహర్నిశలు కష్టపడ్డ వారిని గుర్తించాలనే ఆలోచన ఉందని చెబుతున్నారు. ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఈ కసరత్తు ప్రారంభమైందనే సమాచారం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. అయితే... ఇదే సమయంలో మరో వాస్తవం ప్రజల్లో గుసగుసలుగా వినిపిస్తోంది. పార్టీ కోసం దశాబ్దాలుగా కష్టపడ్డ వారిని పక్కన పెట్టి... డబ్బు, ప్రభావం ఉన్నవారికి అవకాశాలు దక్కే పరిస్థితి మళ్లీ పునరావృతమవుతుందా? అనే అనుమానం బలపడుతోంది. కొందరు నాయకులు తమకు అనుకూలంగా ఉన్నవారిని నామినేటెడ్ పోస్టుల్లో కూర్చోబెట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రత్యేకంగా రియల్ ఎస్టేట్ వ్యాపారాలు, వివాదాస్పద నేపథ్యాలు ఉన్న వ్యక్తులు కూడా రాజకీయ వ్యవస్థలో కీలక స్థానాలు దక్కించుకునే ప్రయత్నాలు చేస్తున్నారనే ప్రచారం తీవ్రంగా ఉంది. కొన్ని ప్రాంతాల్లో అయితే స్థానిక నాయకులను ప్రసన్నం చేసుకోవడానికి ప్లాట్లు, ఖరీదైన బహుమతులు ఇచ్చారనే గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇవి కేవలం ప్రచారమా? లేక జగమెరిగిన సత్యమా? అన్నది ప్రజలే ప్రశ్నిస్తున్నారు.

**ఇది కేవలం పదవుల పోటీ కాదు... ఇది నమ్మకాల పోరాటం.**

ఎన్నో సంవత్సరాలుగా పార్టీని నమ్ముకుని, కష్టకాలంలో కూడా వదిలిపెట్టని కార్యకర్తలు ఇప్పుడు ఒక ప్రశ్న అడుగుతున్నారు. "మా త్యాగాలకు విలువ ఉందా? లేక అధికారంలోకి వచ్చిన తర్వాత మేము మర్చిపోతారా?" ఇక మరో వైపు... పథకాల పేర్లలో మహానేతల గౌరవం, కానీ అమలులో మాత్రం అలసత్వం కనిపిస్తోందనే విమర్శలు ఉన్నాయి. ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ వంటి నాయకుల పేర్లు పెట్టి పథకాలు ప్రకటించడం ఒక వైపు... వాటి అమలులో లోపాలు ఉండటం మరో వైపు... ఇది పార్టీ ప్రతిష్టపైనా ప్రభావం చూపుతోందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో స్వయంగా ఈ ప్రక్రియపై దృష్టి సారిస్తున్నారనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. పార్టీ కోసం నిజంగా పనిచేసిన వారిని గుర్తించి, వారికి న్యాయం చేయాలనే ప్రయత్నం జరుగుతుందా? అనే ఆసక్తి అందరిలో ఉంది. కాంగ్రెస్ పార్టీ ఎదుగుదల వెనుక వేలాది మంది కార్యకర్తల చెమట, కష్టం, నమ్మకం ఉంది. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడం ఇప్పుడు నాయకత్వానికి పెద్ద సవాలు. ఈసారి కూడా డబ్బు, ప్రభావం ఆధారంగా పదవులు కేటాయిస్తారా? లేక నిజంగా పార్టీని కాపాడిన వారికి గౌరవం ఇస్తారా? ఇది కేవలం ఒక నిర్ణయం కాదు... ఇది కాంగ్రెస్ భవిష్యత్తును నిర్ణయించే మలుపు. నిజాయితీకి గౌరవం దక్కితేనే పార్టీ బలపడుతుంది. లేకపోతే... నమ్మకం కోల్పోయిన కార్యకర్తల నిశ్శబ్దమే పెద్ద హెచ్చరికగా మారుతుంది.

# తిమ్మంపేట గ్రామానికి చెందిన దుర్గం సత్యనారాయణకు టెన్త్ బ్యాచ్ కంగ్రాట్స్ తెలియజేశారు







**మంగపేట మార్చి :27 జైభీమ్ న్యూస్**

ములుగు జిల్లా మంగపేట మండలం తిమ్మంపేట గ్రామానికి చెందిన దుర్గం సత్యనారాయణ నిరుపేద కుటుంబం లో పుట్టి పట్టుదలతో చదివి నాకుటుంబానికి నేను ఒక్క మూల స్థంభంగా ఉండాలనే పట్టుదలను సాదించుకోవడం జరిగింది చదువు కొని ఉద్యోగం చేయాలి అనే పట్టుదల ప్రతి ఒక్క మనిషికి ఉంటే సాధించగలము అని నిరూపించడం జరిగింది మంగపేట ప్రభుత్వ పాఠశాలలో 2002-2003 టెన్త్ క్లాస్ బ్యాచ్ చదువుకోని హైదరాబాద్ లో సన్ రైజర్ ఎలేవేటర్స్ సీఈఓ గా చేస్తూ స్వర్ణ నంది ఉగాది పురస్కారం మొగిలి ఎన్ ఎస్ ఎంటర్ టైన్ మెంట్స్ 22-03-2026 నాడు రామగిరి ఫంక్షన్ హాల్ ఖమ్మం లో అందుకోవడం జరిగింది స్వర్ణనంది పురస్కారం అందుకున్నందుకు మా టెన్త్ బ్యాచ్ అందరు వారికీ కంగ్రాట్స్ లేషన్ తెలియజేసినారు ఇలాంటి మరొన్నో అందుకోవాలని కోరుకుంటున్నాము మానుపెల్లి వేణు, వడ్లకొండ ప్రవీణ్, పూజారి రాజు, మానుపెల్లి దేవేందర్ సర్వేషం, బయ్యా కేశవులు, గుగ్గిళ్ల సురేష్, బక్క శ్రీను, రమేష్ ప్రశాంతి, శ్రీదేవి,తదితరులు కంగ్రాట్స్ లేషన్ తెలియ చేశారు.

# శ్రీరామనవమి శుభ సందర్భంగా వృద్ధులకు దోతులు (పంచలు) పంపిణీ చేయడం జరిగింది

**ఎల్తూరి సాయికుమార్**
**స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు**



**తేదీ:-27/03/2026 శుక్రవారం జై భీమ్ న్యూస్**

స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఎల్తూరి సాయికుమార్ మాట్లాడుతూ హనుమకొండ నగరంలోని వృద్ధాశ్రమంలో వృద్ధులకు ధోతి(పంచ), పండ్లు పంపిణీ చేయడం జరిగింది. పండగ సందర్భంగా వృద్ధుల ముఖంలో చిరునవ్వు చిగురించేలా వారికి ఈరోజు పండగ పర్వదినాన్ని పురస్కరించుకొని వివిధ మాధ్యమాల్లో సేవలు అందించడం జరిగింది. వృద్ధులు బయటకు వచ్చి పండుగను సంతోషంగా జరుపుకోలేని పరిస్థితి ఉంది కాబట్టి వారికి ఒక చిన్న సహాయాన్ని అందించడం జరిగింది. స్వేరోస్ ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ఐపీఎస్ రిటైర్డ్ గారి సూచన సలహాల మేరకు పనిచేస్తున్న స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# భక్తిశ్రద్ధల్లో "బోలెడు" దాడులు

మొదటి పేజీ తరువాయి

**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**


దేశంలో ప్రజల జీవన విధానం కన్నా భక్తి మార్గాలపై శ్రద్దలు పెరిగిపోతున్నాయని డాక్టర్ బరిగెల శివ పేర్కొన్నారు.శ్రీరామనవమి సందర్భంగా దేశంలో ఏ రామ మందిరంలో చూసిన భక్తుల పూజలు కిటకిటలాడాయని అభినందించారు.దేశమంతా పండుగ వాతావరణం అలుముకుందని ఏ మందిరంలో చూసిన వందలాదిమంది వేలాదిమంది భక్తులు పూజల్లో పాల్గొన్నారని అభినందించారు.ఏ రాష్ట్రంలో చూసిన మతాన్ని ప్రేరేపించే రాజకీయ నాయకులు ఒక్కరు కూడా భద్రాద్రి రామున్ని దర్శించిన దాఖలాలు లేవని గుర్తు చేశారు.దీన్ని బట్టి చూస్తే కేవలం రాజకీయ స్వార్థం కోసమే అన్ని రాష్ట్రాల్లో కొంతమంది వ్యక్తులను ప్రేరేపిస్తూ ఎన్నికల సందర్భాల్లో మతం అనే పదాన్ని ప్రజలపై రుద్ది దుర్బుద్ధి కలిగిన ఆలోచనతో రాజకీయాల్లో గట్టెక్కుతున్నారన్నది స్పష్టంగా కనిపిస్తుంది అన్నారు.దైవభక్తి అనేది కొన్ని రోజుల పరిమితులుగా కొన్ని వారాల పరిమితులుగా కొన్ని నెలల పరిమితులుగా కొన్ని సంవత్సరాల పరిమితులుగా ఉండకూడదని తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు.ఏ వ్యక్తికైనా దైవభక్తి విశ్వాసంతో కూడినదని అలాంటిది భక్తి రూపంలో దేవుణ్ణి విశ్వసించే ముందు హృదయాన్ని శుద్ధిపరుచుకుంటూ ఆరాధ్య దేవుళ్లను ఆరాధించుకోవాల్సి ఉంటుందని గుర్తు చేశారు.దేశంలో ఎక్కడ లేని విధంగా మతాలు రెచ్చగొట్టబడుతున్నాయి అంటే దానికి కారణం కేవలం రాజకీయ స్వలాభమేనని తెలిపారు.కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడవసారి అధికారంలోనికి వచ్చి గెలిచాక ఆర్ఎస్ఎస్ అనే ప్రైవేట్ సంస్థ దేశభక్తి పేరుమీద దేశ ప్రజలపై ఒక్కసారిగా విరుచుకుపడిందని దేశంలో విద్వాంశకరమైన అలజడులు అల్లర్లు దాడులు సృష్టిస్తూ ప్రేరేపితమైన మతసంఘాలను తయారు చేస్తూ గుంపులు గుంపులుగా ఇతర మతాలపై దాడులు చేయిస్తుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో నైతే క్రైస్తవుల మందిరాల్లోనికి చొరబడి ప్రార్థన స్థలాలను అస్తవ్యస్తం చేస్తూ పోలీసుల ముందే దాడులు చేస్తూ మారణాయుధారులతో ప్రాణాలు తీస్తూ విచ్చలవిడిగా రెచ్చిపోతుంటే ప్రజాస్వామ్యం కన్నుమూసుకుని ప్రభుత్వ వ్యవస్థలు మౌనం ప్రదర్శించడం దేశంలో బరితెగించిన పద్ధతులు బలవంతంగా పెరిగిపోతున్నాయని తీవ్రంగా హెచ్చరించారు.ఇదంతా కేవలం దళితులపై మాత్రమే జరుగుతుందని షెడ్యూల్ కులాలకు చెందిన వ్యక్తులు ఎంతోమంది ఆర్ఎస్ఎస్ లో పనిచేస్తున్నారని బిజెపిలో పనిచేస్తున్నారని బిజెపి అనుబంధ సంస్థల్లో పనిచేస్తున్నప్పటికిని వాళ్లపై కూడా వివక్షత చూపిస్తూ వాళ్ల ప్రాంతాల్లోని సామాన్య ప్రజలపై దాడులు చేస్తున్నప్పటికీ ఎవరు స్పందించకపోవడం ఎవరు మాట్లాడకపోవడం ఎవరు నిలదీయకపోవడం చూస్తుండగానే ఇలాంటివన్నీ జరిగిపోతుండగా దాడులు చేసిన వ్యక్తులే ఆయా పోలీస్ స్టేషన్లో కేసులు పెడుతూ రాజకీయ పలుకుబడిని ఉపయోగించుకొని అధికార పలుకుబడిన ఉపయోగించుకొని ఆర్ఎస్ఎస్ పలుకుబడిన ఉపయోగించుకొని షెడ్యూల్ కులాలకు చెందిన సామాన్యులపై కేసులు కట్టిస్తున్నారని వాళ్ళందరికీ ప్రభుత్వాలు కూడా దగ్గరుండి సహకరిస్తూ ఉండడం ఊహకందని మోసం లాంటిది అన్నారు.పైగా ప్రభుత్వ పెద్దలే షెడ్యూల్ కులాలకు ప్రాధాన్యత ఇస్తామంటూ మందిరాల్లో నిలబడి మనస్సాక్షి మీద ప్రమాణాలు చేస్తూ హామీలు ఇస్తుండగా దేశవ్యాప్తంగా దాడులు ఎందుకు జరుగుతున్నాయంటూ సూటిగా నిలదీశారు.అయ్యప్ప మాల వేసుకున్న భక్తులు ఎంత నిష్టతో ఉంటున్నారో ఎంతటి కఠోర చలిని తట్టుకొని భక్తిశ్రద్ధలను ప్రదర్శిస్తున్నారో వాటన్నిటికీ పైగా వాళ్ళు ఆరాధించుకుంటున్న దేవుళ్ళతోపాటు ఇతర మతస్తులపై కూడా అదే విధమైనటువంటి గౌరవాన్ని ప్రదర్శిస్తూ దైవభక్తిని చాటుకుంటున్నారని మతపరమైన విషయానికి వచ్చినప్పుడు ఇతర మతస్తులపై ఏ ఒక్క కాడ కూడా దాడులు చేసిన దాఖలాలు కనిపించవన్నారు.దేశంలో ప్రస్తుతం కొనసాగించబడుతున్న దైవభక్తి బూతు పురాణాలకు మార్గాలను సిద్ధపరుస్తుందని మనస్ఫూర్తిగా దేవుని ఆరాధించడం మనసు చంపుకొని ఇతర మతస్తులను పచ్చి బూతులు తిట్టడం దైవభక్తిలో భాగంగా భావించే పరిస్థితులను రాజకీయ పురోహితులు చేస్తున్న విష ప్రయోగాలనేనని గుర్తు చేశారు.దేశవ్యాప్తంగా నిర్వహించబడుతున్న పండుగ వాతావరణంలో ఏ ఒక్క కాడ కూడా ఇతర మతస్థులు ఆటంకాలు కనపరిచింది లేదని స్పష్టం చేశారు.అన్ని కులాలలో అన్ని మతాలకు చెందిన ప్రజలు ఉంటుండగా కేవలం ఎస్సీ కులానికి చెందిన వాళ్లను మాత్రమే టార్గెట్గా చేసుకొని ఎందుకు దాడులు నిర్వహిస్తున్నారు అంటూ సూటిగా ప్రశ్నించారు.ఇంతటి దైవభక్తిని ప్రదర్శించే వ్యక్తులు అంతే దాడులను ప్రేరేపించడం వెనకాల దైవభక్తి దాగి ఉందా రాజకీయ శక్తుల హస్తం ఉందా అసాంఘిక శక్తుల కుట్రలు ఉన్నాయా ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని బలంగా ప్రయోగించాలని బలవంతపు ఒత్తిళ్లు ఉన్నాయా తెలియదు గాని ఎస్సీ కులస్తులంటేనే దేశవ్యాప్తంగా ప్రధానమంత్రి మోడీతో సహా గజగజ వనికే రోజులు ఏర్పడ్డాయని అందుకే అన్ని రాష్ట్రాల్లోని ముఖ్యమంత్రులు ఎస్సీలపై మాత్రమే దాడులను ప్రేరేపిస్తున్నారని పైకి నీతి మాటలు మాట్లాడుతూ లోలోపల కుళ్ళుబుద్ధిని ప్రదర్శిస్తున్నారని అలాంటివన్నీ ఇలాంటి పండుగ వాతావరణంలో విచ్చలవిడిగా బయటపడుతున్నాయని గుర్తు చేశారు.దేవుని మందిరాల్లోనికి వెళుతూ దైవాన్ని మొక్కుకొని నిజాలు మాట్లాడాలని కానీ మానవత్వం విశ్వాసం దైవభక్తిని చంపుకొని అదే దేవుళ్ళ మీద ప్రమాణాలు చేస్తూ దైవ మందిరాల్లోనే అబద్ధాలు మాట్లాడడం ఏదైతేవుందో అలాంటిది అంతా రాజకీయ నాయకులకే చెల్లుబాటు అవుతుందని గుర్తు చేశారు.దేశంలో పెరిగిపోతున్న దాడులన్నీ రాజకీయ నాయకుల కనసందలోనే జరుగుతున్నాయని రాజకీయ నాయకుల వద్ద ఉంటున్నటువంటి ప్రధాన అనుచరులు సామాన్య యువతను ప్రలోభాలకు, నిత్యవసరాలకు, బానిసలను చేస్తూ దేవుళ్ల పేరు మీద దాడులు చేయిస్తున్నారని ప్రతి దాడి వెనుక ఏదో ఒక పార్టీకి చెందిన ఏదో ఒక రాజకీయ నాయకులు ప్రోత్బలం ఉంటుండడం వల్ల సామాన్యులు దాడుల పేర్ల మీద నలిగి పోవాల్సి వస్తుందని గుర్తు చేశారు.ఎన్నికల సమయాల్లో ఓట్ల కోసం ఎస్సీ కులస్తుల కాళ్లు పట్టుకున్న నాయకులు వేల సంఖ్యలో కలరని గుర్తుచేస్తూ ఎన్నికలు అయిపోగానే గెలిచిన ప్రతి నాయకుడు వాళ్ళ వాళ్ళ ప్రాంతాల్లోని షెడ్యూల్ కులస్తులపై తీవ్రమైన కక్షలు పెంచుకొని దాడులు చేయిస్తున్నారని తీవ్రంగా హెచ్చరించారు.దైవభక్తి అనేది ప్రతి వ్యక్తికి శాశ్వత కాలానికి సంబంధించినదని గుర్తుచేస్తూ దేవునికి విశ్వాసికి మధ్య దైవభక్తి అనే ఒడంబడిక కొంతకాలం మట్టుకే పరిమితమయ్యేది కాదని ఏ కులస్తులైన ఏ మతస్తులైన ఏ జాతీయులైన ఏ వర్గీయులైన ఏ ప్రాంతీయులైన దైవభక్తిపై ఉన్న శ్రద్ధ సమాజంపై చూపించాలని ఇలాంటి పండుగ వాతావరణంలో వ్యక్తిగతంగా దేవుళ్ళతో చేసుకుంటున్న ప్రమాణాలను, వ్యక్తిగత సత్సంబంధాలను ఎల్లకాలం కొనసాగించాలని తెలుపుతూ దేవుని పేరున దాడులు చేసే సంస్కృతి పురాతన కాలం నుండి ఎలా కొనసాగిందో తెలియదు గానీ ప్రస్తుత కాలంలో తెల్లవారితే ఎక్కడ దాడులు జరుగుతున్నాయో తెలియకుండా పోతుందన్నారు.తెలుగు రాష్ట్రాల్లో శాంతిభద్రతలకు పూర్తిగా విఘాతం కల్పించబడుతున్నాయని ఇతర రాష్ట్రాల్లోని వ్యక్తులంతా తెలుగు రాష్ట్రాల్లో పాతుకుపోయి వ్యాపారాల పేరుమీద రాజకీయాల పేరు మీద మతాల పేరు మీద ఎస్సీ కులస్తులపై తీవ్రమైన దాడులు చేయిస్తున్నారని తెలిపారు.రాజకీయాల్లో దాడులు జరగడం సహజంమే,అధికార పదవుల్లో దాడులు జరగడం సహజమే,వివిధ పార్టీల మధ్య వాగ్వివాదాలతో కూడిన భౌతిక దాడులు సంభవించడం సహజమైనప్పటికిని ప్రస్తుతం అవన్నీ తగ్గించబడుతూ అన్ని పార్టీల నాయకులందరూ ఏకమై మతం అనే ముసుగును అడ్డం పెట్టుకొని తక్కువ కులస్తులపై దాడులు చేయించడం ఆనవాయితీగా పెట్టుకుంటూ రాజకీయ పబ్బం గడుపుకుంటూ తెల్లారితే దేవుళ్లకు దండం పెట్టుకుంటూ వాళ్ళ నిజాయితీని ప్రదర్శిస్తుండడం ఎలాంటి దైవభక్తిని కనపరుస్తుందో అలాంటి నాయకులకే భౌతిక దాడులు చేయించే సంస్కృతి ఎక్కువగా ఉంటుందని అవి బయటకు తెలియాలంటే వాళ్ళ మనస్సాక్షికే వదిలేయాలంటూ గుర్తు చేశారు.పరస్పర దాడులు సంభవిస్తున్నది కేవలం సామాన్యుల మధ్యనేనని ఒక వర్గం సామాన్యులు అసాంఘిక శక్తుల చేత ప్రేరేపింపబడుతూ మరొక సామాన్య వర్గం మీద దాడి చేస్తున్నారని వీటినన్నిటిని ప్రోత్సహిస్తూ ప్రేరేపిస్తూ దగ్గరుండి చూస్తున్న పెద్ద మనుషులంతా ఆనందంతో పులకరించి పోతున్నారని గుర్తు చేశారు.దేశంలో మతాల పేరున దాడులు చేసే సంస్కృతి పూర్తిగా నిర్మూలించబడాలని పూర్తిగా విస్మరించబడాలని దానికోసం అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ప్రత్యేకమైన చట్టాలను తీసుకువచ్చి ప్రభుత్వాలకు కఠినమైన ఆదేశాలు చేయాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

# మానవ అక్రమ రవాణా కేసు

**జగ్గారెడ్డిని నిర్దోషిగా ప్రకటించిన కోర్టు**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

దశాబ్ద కాలానికి పైగా సంచలనం సృష్టించిన మానవ అక్రమ రవాణా (హ్యూమన్ ట్రాఫికింగ్) కేసులో కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జగ్గారెడ్డి (జయప్రకాష్ రెడ్డి), ఏఐసీసీ కార్యదర్శి జెట్టి కుసుమ కుమార్‌కు భారీ ఊరట లభించింది. ఈ కేసులో వీరిద్దరినీ నిర్దోషులుగా ప్రకటిస్తూ హైదరాబాద్‌లోని ప్రజాప్రతినిధుల ప్రత్యేక కోర్టు గురువారం తీర్పు వెల్లడించింది. ఈ కేసు మూలాలు 2004 నాటివి. అప్పట్లో ఎమ్మెల్యేగా ఉన్న జగ్గారెడ్డి, తన అధికారిక లెటర్ హెడ్‌ను ఉపయోగించి ప్రాంతీయ పాస్‌పోర్టు అధికారికి లేఖ రాశారని.. తన భార్య, కుమార్తె, కుమారుడి పేర్లతో నకిలీ ధ్రువీకరణ పత్రాలు సృష్టించి ముగ్గురు వ్యక్తులను అమెరికాకు తరలించారని ఆరోపణలు వచ్చాయి. నకిలీ డాక్యుమెంట్లతో పాస్‌పోర్టులు పొంది, వారిని అమెరికా తీసుకెళ్లడం ద్వారా డబ్బు సంపాదించారనేది ప్రధాన ఆరోపణ. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 2018లో ఈ కేసు నమోదైంది. ఆ సమయంలో పోలీసులు జగ్గారెడ్డిని అరెస్టు చేయగా, ఆయన సుమారు మూడు నెలల పాటు జ్యుడీషియల్ రిమాండులో వున్నారు. ఈ కేసులో జగ్గారెడ్డిని ఏ1గా, కుసుమ కుమార్‌ను ఏ3గా చేర్చారు. జగ్గారెడ్డి 2018-23 వరకు సంగారెడ్డి ఎమ్మెల్యేగా కొనసాగడంతో, ఈ కేసు విచారణను ప్రజాప్రతినిధుల ప్రత్యేక కోర్టు చేపట్టింది. సుదీర్ఘ విచారణ అనంతరం, జగ్గారెడ్డి, కుసుమ కుమార్ నేరానికి పాల్పడినట్లు సరైన ఆధారాలు లేవని కోర్టు అభిప్రాయపడింది. నేరాలు రుజువు కాకపోవడంతో వారిపై ఉన్న కేసును కొట్టివేస్తూ, ఇద్దరినీ నిర్దోషులుగా ప్రకటిస్తూ తీర్పునిచ్చింది. ఈ కేసులో నిందితుల తరపున న్యాయవాది జి.సంతోష్ రెడ్డి వాదనలు వినిపించారు.



# భద్రాచలంలో ఘనంగా సీతారాముల కళ్యాణం

**పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం రేవంత్ రెడ్డి దంపతులు**

**భద్రాచలం, జై భీమ్ న్యూస్**

శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని భద్రాచలంలో జరిగిన సీతారాముల కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. ఈ వేడుకకు సీఎం రేవంత్ రెడ్డి సతీసమేతంగా హాజరయ్యారు. సంప్రదాయం ప్రకారం స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఇదే సందర్భంగా ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న భద్రాద్రి ఆలయ అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. శ్రీరామనవమి నాడు పాలకులు స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించడం గోల్కొండ నవాబుల కాలం నుంచి వస్తున్న ఆనవాయితీ. ఈ సంప్రదాయాన్ని గౌరవిస్తూ సీఎం రేవంత్ రెడ్డి తన అర్ధాంగితో కలిసి స్వామివారికి వస్త్రాలు అందజేశారు. తెలంగాణ సీఎంగా బాధ్యతలు చేపట్టాక, భద్రాద్రి రాముడిపై తన భక్తిని చాటుకుంటూ ఆలయ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నారు. భద్రాచలం ఆలయాన్ని మూడు దశల్లో విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం మొత్తం రూ.586 కోట్లతో ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇందులో భాగంగా తొలి దశలో రూ.351 కోట్లతో చేపట్టనున్న పనులకు ముఖ్యమంత్రి శ్రీరామనవమి రోజునే భూమిపూజ చేసి శ్రీకారం చుట్టారు.



# విషంగా మారిన చికెన్..

**ప్రజల ప్రాణాలతో వ్యాపారం! 352 కిలోల కుళ్ళిన మాంసం**

**హైదరాబాద్(జై భీమ్ న్యూస్)**

డబ్బు కోసం మనుషుల ప్రాణాల్ని పణంగా పెట్టే దారుణ ఘటన నగరంలో వెలుగుచూసింది. కుళ్ళిపోయిన చికెన్‌ను నిల్వ ఉంచి,అదే మాంసాన్ని హోటళ్లకు,స్థానిక విక్రేతలకు సరఫరా చేస్తూ ప్రజలను విషం తినిపిస్తున్న వ్యాపారిని హైదరాబాద్ సీటీ పోలీస్ టాస్క్ ఫోర్స్ బృందం అరెస్ట్ చేసింది. విశ్వసనీయ సమాచారం మేరకు మూసాపేట సమీపంలోని భరత్ నగర్ ప్రాంతంలో 'హ్రా= చికెన్' పేరుతో నడుస్తున్న గోదాంపై అకస్మిక దాడి జరిపారు. అక్కడ కనిపించిన పరిస్థితులు భయంకరంగా ఉన్నాయి. పూర్తిగా అపరిశుభ్రమైన వాతావరణంలో కుళ్ళిపోయిన చికెన్ నిల్వ ఉంచి, అదే మాంసాన్ని మార్కెట్‌లోకి పంపుతున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ కేసులో నిందితుడు సూరజ్ పాల్ (66), కూకట్‌పల్లి నివాసి. లాభం కోసం ప్రజల ఆరోగ్యాన్ని పట్టించుకోకుండా ఈ అక్రమ వ్యాపారం కొనసాగిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. దాడిలో భాగంగా సుమారు 352 కిలోల గడ్డకట్టిన కుళ్ళిన చికెన్ (రెక్కలు, రొమ్ము భాగాలు, కాలేయం) స్వాధీనం చేసుకున్నారు. ఈ మాంసం పూర్తిగా మానవ వినియోగానికి అనర్హమని అధికారులు స్పష్టం చేశారు. ఇంకా విచారకరమైన విషయం ఏమిటంటే, ఈ సంస్థకు సంబంధించిన ఖీూూా× లైసెన్స్ గడువు ముగిసినా ఎలాంటి భయం లేకుండా వ్యాపారం కొనసాగిస్తున్నారు. ఇది కేవలం నిర్లక్ష్యం కాదు... ప్రజల ప్రాణాలపై నేరం. నిందితుడిని, స్వాధీనం చేసుకున్న మాంసాన్ని సనత్ నగర్ పోలీస్ స్టేషన్‌కు అప్పగించి కేసు నమోదు చేశారు. విచారణ కొనసాగుతోంది.



# దారుణం.. 30 మంది బాలికలపై మూడేళ్లుగా అత్యాచారం..



**జై భీమ్ న్యూస్(గోవా)**

గోవాలో దారుణం జరిగింది. బీజేపీ కార్పొరేటర్ కొడుకు సుమారు 30 బాలికలను మూడేళ్లుగా రేప్ చేయడం కలకలం రేపుతోంది. వీడియోలు రికార్డు చేసి వాళ్లని బ్లాక్ చేయడం దుమారం రేపింది. ఈ విషయం బయటికి రావడంతో స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సమాచారం మేరకు పోలీసులు అతడిని అరెస్టు చేశారు. ఇక వివరాల్లోకి వెళ్తే.. గోవాలో బీజేపీ కార్పొరేటర్ సుశాంత్ నాయక్ కొడుకు సోహమ్ (22) సుమారు 30 మంది బాలికలను లైంగికంగా వేధించాడు. గత మూడేళ్ల నుంచి వాళ్లపై అత్యాచారాలు చేస్తూ వచ్చాడు. ఆ వీడియోలు రికార్డు చేసి వాళ్లను బ్లాక్మెయిల్ చేశాడు. ఎవరికైనా చెబితే ఆన్లైన్లో షేర్ చేస్తానంటూ బెదిరించాడు. అయితే మార్చి 22న ఆదివారం రాత్రి సోహమ్ తన స్నేహితులతో కలిసి మద్యం సేవించాడు. తాను బాలికలతో చేసిన లైంగిక చర్యల వీడియోలను వాళ్లకి చూపించాడు. దీంతో ఈ విషయం బయటపడటంతో స్థానికులు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులకు ఫిర్యాదు చేశారు. సోహమ్పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీంతో పోలీసులు అతడిని అరెస్టు చేశారు. ప్రస్తుతం అతడిపై విచారణ జరుగుతోందని తెలిపారు. నిందితుడిపై చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.బాధిత బాలికలను గుర్తించి వాంగ్మూలం రికార్డు చేస్తామన్నారు. అలాగే బాధిత బాలికలకు గోప్యత, భద్రత ఉంటుందని తెలిపారు.

# మెడికవర్ ఆసుపత్రి వైద్యుల

**ఒక అద్భుతమైన వైద్య విజయం**



**బెంగళూరు జై భీమ్ న్యూస్ :**

పశ్చిమ బెంగాల్‌కు చెందిన 26 ఏళ్ల యువకుడు, ఏడాదిన్నర కాలంగా ఒక తీవ్రమైన సమస్యతో బాధపడుతూ, వైట్‌ఫీల్డ్‌లోని మెడికవర్ ఆసుపత్రిలో విజయవంతంగా చికిత్స పొంది, ఇప్పుడు ఒక కొత్త జీవితాన్ని ప్రారంభించాడు. మలవిసర్జన సమయంలో పేగులు బయటకు వచ్చే సమస్యతో ఆ రోగి బాధ పడేవాడు. కాలక్రమేణా, ఈ సమస్య తీవ్రమై, గత మూడు నెలలుగా అతని పేగులు పూర్తిగా బయట ఉండి కుళ్లిపోయాయి. దీనివల్ల తీవ్రమైన నొప్పి, అసౌకర్యం కలగడంతో పాటు, రోజువారీ పనులు చేసుకోవడం కూడా కష్టంగా మారింది. అతను రెండు కాళ్లలో నొప్పితో పాటు, చేతులు కాళ్లు నిరంతరం జలదరిస్తున్నట్లుగా కూడా అనుభవించాడు. అనేక చోట్ల చికిత్స పొందినప్పటికీ, రోగి పరిస్థితి రోజురోజుకు క్షీణిస్తూనే ఉంది. ఇది శారీరకంగానే కాకుండా మానసికంగా కూడా ఒక పెద్ద సవాలుగా మారింది. చివరగా, అతను పశ్చిమ బెంగాల్ నుండి బెంగళూరులోని వైట్‌ఫీల్డ్‌లో ఉన్న మెడికవర్ ఆసుపత్రిని సందర్శించి, కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ కౌశిక్ సుబ్రమణియన్‌ను సంప్రదించాడు. సమగ్రమైన పరీక్షలు మరియు అవసరమైన పరిశోధనల అనంతరం, అతనికి "ఇన్‌కర్సరేటెడ్ రెక్టల్ ప్రోలాప్స్" మరియు "గాంగ్రేనస్ మ్యూకోసా" ఉన్నట్లు నిర్ధారణ అయింది. దీంతో వైద్యులు అత్యవసర శస్త్రచికిత్స అవసరమని నిర్ణయించారు. శస్త్రచికిత్స సమయంలో, రెండు పిరుదుల ప్రాంతాలలో ఒత్తిడి పుండ్లు (ప్రెజర్ సోర్స్) కనిపించాయి మరియు పేగు భాగం కుళ్ళిపోయింది. అవసరమైన శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు. శస్త్రచికిత్స తర్వాత రోగి బాగా కోలుకుని, ఇప్పుడు పూర్తిగా నయమై ఇంటికి తిరిగి వెళ్ళాడు. గత ఒకటిన్నర సంవత్సరాలుగా అతను నరాల సమస్యతో బాధపడుతున్నాడని, దాని ఫలితంగా మలవిసర్జన సమయంలో అతని పేగులు బయటకు వస్తున్నాయని తెలిసింది. గత మూడు నెలలుగా ఈ సమస్య తీవ్రమైంది. ఈ సమయంలో, న్యూరో సర్జన్ డాక్టర్ దీపక్ అరసికెరె నరాలకు సంబంధించిన సమస్యకు చికిత్స అందించారు. ఈ విషయంపై డాక్టర్ కౌశిక్ సుబ్రమణియన్ మాట్లాడుతూ "ఇలాంటి వ్యాధులను నిర్లక్ష్యం చేస్తే ప్రాణాంతకం కావచ్చు. సకాలంలో చికిత్స పొందడం అత్యంత ముఖ్యం," అని అన్నారు.

# పాత చీపురు దుబ్బ ఆంజనేయస్వామి గుడి వద్ద సీతారాముల కళ్యాణం

**బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు**



**మంగపేట మార్చి 27: జైభీమ్ న్యూస్**

ములుగు జిల్లా మంగపేట మండలం పాత చీపురు దుబ్బ గ్రామంలో స్వయంభుగా వెలిసిన ఆంజనేయస్వామి గుడి వద్ద సీతారాముల కళ్యాణం భక్తిశ్రద్ధలతో వేడుకలను ఘనంగా జరిపారు.శ్రీ సీతారాముల దివ్య కళ్యాణం ప్రజలకు శాంతి, సౌభాగ్యం, ఐక్యతను ప్రసాదించాలనీ ఆకాంక్షించారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో సత్సంబంధాలను పెంపొందించడంతో పాటు సనాతన సంప్రదాయాల పరిరక్షణకు దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని ఆశీస్సులు పొందారు.ఈ కార్యక్రమంలో జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు తాటి కృష్ణ జిల్లా బిఆర్ఎస్ పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి బాడిషా నాగ రమేష్ కొమరం ధనలక్ష్మి యలవర్తి శ్రీనివాసరావు మండల సంతోష్ మునిగల మహేష్ కొమరం తేజ తదితరులు పాల్గొన్నారు

# శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ ప్రారంభోత్సవం ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న కాకులమర్రి దంపతులు






**ఏటూరునాగారం మార్చి 27: జై భీమ్ న్యూస్**

ఏటూరునాగారం మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని స్థానిక రామాలయం సమీపంలో పుట్ట రూపంలో వెలిసిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమం ఈరోజు అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగింది. ఈ ఆలయాన్ని సర్పంచ్ శ్రీమతి కాకులమర్రి శ్రీలత - లక్ష్మణ్ బాబు దంపతులు ఈరోజు ఉదయం 10: గంటలకు శాస్త్రోక్తంగా ప్రారంభించారు.మాట నిలబెట్టుకున్న నాయకత్వం గతంలో భక్తులకు ఇచ్చిన హామీ మేరకు, ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేసి ఈరోజు భక్తులకు అంకితం చేశారు. ఇచ్చిన మాటను అక్షరాలా అమలు చేస్తూ, ఈ ఆధ్యాత్మిక కేంద్రాన్ని భక్తుల కోసం అందుబాటులోకి తీసుకురావడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఏటూరునాగారం మరియు పరిసర ప్రాంతాల నుండి భక్తులు, గ్రామ పెద్దలు, మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. సర్పంచ్ దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు మరియు మండల బీఆర్ఎస్ నాయకులు ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# యుద్ధప్రాతిపదికన మిషన్ భగీరథ పైపులైన్ మరమ్మతులు పూర్తి చేయాలి

**సర్పంచ్ కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు**

**ఏటూరునాగారం మార్చి 27: జైభీమ్ న్యూస్**




ఏటూరు నాగారం మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో దెబ్బతిన్న మిషన్ భగీరథ ప్రధాన పైపులైన్ మరమ్మతు పనులను సర్పంచ్ కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు శుక్రవారం స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు.గ్రామంలో కొత్త విద్యుత్ లైన్ల స్తంభాల ఏర్పాటు కోసం విద్యుత్ శాఖ వారు గుంతలు తీస్తున్న క్రమంలో, ప్రమాదవశాత్తు మిషన్ భగీరథ ప్రధాన పైపులైన్ ధ్వంసమైంది. దీనివల్ల గత కొంతకాలంగా కొన్ని వార్డుల్లో నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడింది.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతు ప్రజలకు తాగునీటి ఇబ్బంది కలగకుండా పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను సిబ్బందిని ఆదేశించారు. మరమ్మతులకు అవసరమైన ప్రత్యేక సామాగ్రిని ఇప్పటికే ఇతర ప్రాంతాల నుండి తెప్పించామని, పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టి శనివారం కల్లా అన్ని వార్డులకు యథావిధిగా నీటి సరఫరాను పునరుద్ధరిస్తామని ఆమె హామీ ఇచ్చారు. అనివార్య కారణాల వల్ల జరిగిన ఈ అంతరాయానికి గ్రామ ప్రజలు సహకరించాలని, సాధ్యమైనంత త్వరగా సమస్యను పరిష్కరిస్తామని సర్పంచ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు వార్డు సభ్యులు గ్రామ పెద్దలు గ్రామపంచాయతీ సిబ్బంది సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు



# తిరుమలాయపల్లిలో సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

**బాధిత కుటుంబాలకు ఊరటనిచ్చిన కాంగ్రెస్ నాయకులు**



**రాయపర్తి(జై భీమ్ న్యూస్)**

తిరుమలాయపల్లి గ్రామంలో అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలకు ఊరటనిచ్చే విధంగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు.పాలకుర్తి శాసనసభ్యురాలు హనుమాండ్ల యశస్విని రాజా రాంమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముద్రబోయిన వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామానికి చెందిన పలువురు అనారోగ్య కారణాల వల్ల ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందగా,వారికి సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక సాయం అందించారు. లబ్ధిదారుల వివరాలు తాళ్లపల్లి వెంకటలక్ష్మి 60,000 అన్నపు శంకరమ్మ 16,000 గడ్డం సోమనర్సయ్య 30,000 పొడి శెట్టి సంతోష్ 58,000, ఈ సహాయం అందడంతో బాధిత కుటుంబాలు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలం బీసీ సెల్ అధ్యక్షుడు మచ్చ కుమారస్వామి, వశపాక ఎల్లయ్య, జీనుగు సోమిరెడ్డి, శీల ఎల్లారెడ్డి, భాషబోయిన ఎల్లయ్య, వశపాక నరసయ్య తదితరులు పాల్గొన్నారు. పేదలకు ఆరోగ్య సహాయం అందించడంలో సీఎం రిలీఫ్ ఫండ్ కీలక పాత్ర పోషిస్తోందని నాయకులు తెలిపారు.

# నేటి నుంచి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు

**ఐనవోలు : (జై భీమ్ న్యూస్)**




ఐనవోలు ప్రియదర్శిని యూత్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని యూత్ అధ్యక్షులు నరిగే రాజేష్, కార్యదర్శి సాంబారి శివకుమార్ లు తెలిపారు.నేటి నుంచి పోటీలు ప్రభుత్వ పాఠశాల వెనుకాల గ్రౌండ్ లో ప్రారంభమవుతాయని ఎంట్రీ ఫీజు వెయ్యి రూపాయలని తెలిపారు.ప్రథమ బహుమతి రూ.25016, ద్వితీయ బహుమతి రూ.15016,తృతీయ బహుమతి రూ. 7016 లతో పాటు మ్యాన్ అఫ్ ధీ సీరీస్, మ్యాన్ అఫ్ మ్యాచ్ లకు పరితోషికం ఇవ్వనున్నట్లు తెలిపారు.ఆసక్తి గలవారు పేర్ల నమోదు, ఇతర వివరాల కోసం ఫోన్ నంబర్లు 9866759946,9989415238 సంప్రదించాలని కోరారు.

## శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎర్రబెల్లి స్వర్ణ దంపతులు



**ఎక్సైజ్ కాలనీ / జై భీమ్ న్యూస్ :**

హనుమకొండ ఎక్సైజ్ కాలనీలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీ రామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ–వరదరాజేశ్వర్ రావు దంపతులు హాజరై భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు వేద మంత్రోచ్ఛారణల మధ్య శ్రీ సీతారాముల కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి స్వర్ణ ప్రత్యేక పూజలు నిర్వహించి, దివ్య ఆశీర్వాదాలు పొందారు. అనంతరం మాట్లాడుతూ, శ్రీ రామనవమి పర్వదినం ప్రతి ఇంటిలో ఆనందం, శాంతి, సౌభాగ్యాలను నింపాలని, శ్రీరామచంద్రుని కృప రాష్ట్ర ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. సమాజంలో ధర్మం, నీతి, సత్యం విలువలు మరింతగా పెంపొందాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## భద్రకాళి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సీతారాముల కళ్యాణం

**పాల్గొన్న ఎమ్మెల్యే నాయినితో యువజన కాంగ్రెస్ నాయకులు దేవన విష్ణువర్ధన్ రెడ్డి**





**హన్మకొండ, 27 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

హనుమకొండ న్యూ బస్టాండ్ పరిసరాల్లో భద్రకాళి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. భక్తి శ్రద్ధలతో సాగిన ఈ వేడుకలు స్థానికంగా ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పాయి. గత పది సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో సాంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్న శ్రీ సీతారాముల కళ్యాణాన్ని ఈసారి మరింత వైభవంగా జరిపినట్లు అసోసియేషన్ సభ్యులు తెలిపారు. వేద మంత్రోచ్ఛారణల మధ్య శ్రీ సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే యువజన కాంగ్రెస్ నాయకులు దేవన విష్ణువర్ధన్ రెడ్డి, 7వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు తోట పవన్, రోహిత్ సింగ్ ఠాకూర్, మంద రాకేష్ తదితరులు పాల్గొని కార్యక్రమానికి మద్దతు తెలిపారు. అలాగే భద్రకాళి యూత్ అసోసియేషన్ నాయకులు ధర్మ సతీష్ రెడ్డి, బొడిగే శ్రీను, వెల్దండి నవీన్, మణిదీప్, ఆకాష్ సహా కాలనీ వాసులు, మహిళలు పెద్ద ఎత్తున హాజరై వేడుకలను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా భక్తులకు సుమారు 1000 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం విశేషం. కార్యక్రమం మొత్తం భక్తి, ఆనందోత్సాహాల నడుమ విజయవంతంగా ముగిసింది.

## షేక్‌పేటలో గ్యాస్ సిలిండర్ల కోసం 'యుద్ధం'..

**డెలివరీ ఆటోపై ఎగబడ్డ జనం !**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

హైదరాబాద్ నగరంలో గ్యాస్ సిలిండర్ల కొరత తీవ్ర రూపం దాల్చింది. సరఫరాలో జాప్యం కారణంగా విసిగిపోయిన వినియోగదారులు ఏకంగా డెలివరీ ఆటోను అడ్డుకుని సిలిండర్ల కోసం ఎగబడ్డారు. షేక్‌పేట జంక్షన్ సమీపంలో జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వివరాల్లోకి వెళితే.. ఫిల్మ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక గ్యాస్ ఏజెన్సీ నుంచి లోడ్‌తో వస్తున్న డెలివరీ ఆటోను స్థానికులు చుట్టుముట్టారు. గ్యాస్ బుక్ చేసి వారం రోజులు దాటినా సిలిండర్లు రావడం లేదని, ఏజెన్సీ సిబ్బంది సరైన సమాధానం ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆటోలో ఉన్న సిలిండర్లను బలవంతంగా దించుకునేందుకు ప్రయత్నించడంతో అక్కడ కాసేపు గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. వెంటనే స్పందించిన గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది, కొందరు స్థానికులు వినియోగదారులను వారించారు. నిబంధనల ప్రకారం డెలివరీ చేయాల్సి ఉంటుందని, ఇలా చేయడం సరికాదని సర్దిచెప్పడంతో పరిస్థితి సద్దుమణిగింది. గత కొన్ని రోజులుగా నగరంలోని చాలా ప్రాంతాల్లో ఎల్పీజీ సిలిండర్ల సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. సకాలంలో గ్యాస్ అందక సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు వెంటనే జోక్యం చేసుకుని గ్యాస్ పంపిణీ వ్యవస్థను క్రమబద్ధీకరించాలని నగరవాసులు కోరుతున్నారు.

# గిరిజన పట్టా భూమిలో గిరిజనుల అనుమతి లేకుండా నిర్మించిన ఎన్టీఆర్ విగ్రహమును తొలగించాలి

**పెసా గ్రామ సభ తీర్మానం లేకుండా ప్రభుత్వ జిల్లా కలెక్టర్ అనుమతి లేకుండా నిర్వహించిన ఎన్టీఆర్ విగ్రహము ఉగ్రవాదులు నిర్మించారా అని బావిస్తున్నాం**

**మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు గొప్ప వీరయ్య**



**మంగపేట మార్చి 27: జైభీమ్ న్యూస్**

ములుగు జిల్లా మంగపేట మండలంలో శుక్రవారం రోజున మన్యసీమ ముఖ్య కార్యకర్తల సమావేశమై మన్య సీమ భవనంలో మండల అధ్యక్షుడు తాటి నాగరాజు అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు గొప్ప వీరయ్య హాజరై మాట్లాడుతూ ములుగు జిల్లా షెడ్యూల్డ్ ఏరియా ఏజెన్సీ ప్రాంతము భారత రాష్ట్రపతి తేది 07-12-1950 రోజున గిరిజన గ్రామాలుగా గుర్తించబడినవి ఆంధ్ర నుండి వలస వచ్చి కోయ బ్రాహ్మనందం అనే గిరిజనేతరుడు కమ్మ కులంనకు చెందినవాడు 1973 లో మంగపేట తహసీల్దార్ 23 రెవిన్యూ గ్రామాలు నాన్ షెడ్యూల్డ్ గ్రామాలు అంటూ హైకోర్టు కేసులు నమోదు చేసి గిరిజనులు అభివృద్ధి చెందకుండా అడ్డుపడిన కోయ బ్రాహ్మనందం కమ్మ కులంనకు సపోర్ట్ చేస్తున్న కాంగ్రెస్ టీడీపీ పార్టీ కేంద్ర రాష్ట్ర అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్యకు గిరిజనులకు నష్టము చేసే విధముగా ప్రకటనలు ఇవ్వడం సిగ్గు అనిపించడం లేదా? మన గిరిజన జాతికి మోసము, నష్టము చేసిన కమ్మ కులం వారికి సపోర్ట్ చేయడం అంతర్యమేమిటి ఎన్ని ప్యాకేజిలు తీసుకున్నావు పద్మూర్ రెవిన్యూ గ్రామము సర్వే నెంబర్ 95 లో 0-24 సర్వే నెంబర్ 96 లో 1-35 గిరిజన పట్టా భూములు ముక్తి పొట్టి, ముక్తి పాపయ్య, ముక్తి రామయ్య, ముక్తి బుచ్చయ్యల, గిరిజనులకు చెందిన భూములు కమ్మ కులంవారు కమ్మ కులం సంఘం గిరిజన సంఘాలను గిరిజన పట్టాదారుని ఏమి మాత్రము అడుగలేదు దౌర్జన్యంగా గిరిజన పట్టా భూములలో ఎన్టీఆర్ విగ్రహము నిర్మించడానికి పర్మిషన్ ఎవరు ఇచ్చారు. నిర్మించమని ఎవరు అనుమతి ఇవ్వలేదు, కుమరం భీమ్ ఆదివాసీ పోరాటాల ఫలితమే నిజాం ప్రభుత్వ 1347 పస్లి ( క్రీ,శ, 1937 ) 1359 పస్లి ( క్రీ, శ, 1949 ) చట్టాల ద్వారా గిరిజన భూ బదలాయిశీపు నిషేధ చట్టానికి పునాదులు వేశారు. గిరిజనుల హక్కుల రక్షణ కోసం 1949 అక్టోబర్ 1 న చట్టం తయారు చేయబడింది 1946 లో నిజాం, ప్రభుత్వం తెలంగాణలో గిరిజనుల ప్రయోజనాలను కాపాడుటకై సాంఘిక సేవశాఖ సంస్థ ఏర్పాటు చేసి గిరిజన ప్రాంతములు చట్టం చేసాడు కుమరం భీమ్ పోరాట పలితముగా హైమండ్రాఫ్ గిరిజనులపై పరిశోధన చేసి వారు 1945 లో ఐటీడీఏ లకు పునాదులు వేశారు ఎన్టీఆర్ ఐటీడీఏ లు స్థాపించలేదు ఎన్టీఆర్ ఆదివాసీ విద్యార్థులకు విద్యబుద్దులు అనేది చేయలేదు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ప్రభుత్వములో గిరిజనుల 1/59, 1/70 గిరిజన చట్టాలు తీసి వేయడానికి అసెంబ్లీలో బిల్లు పెట్టి పాస్ చేయించి అప్పటి గవర్నర్ తో గిరిజన చట్టాలు రద్దు చేయాలి. చేసినవాడు గిరిజనులకు మోసం చేయడానికి నష్టం చేయడానికి గిరిజనులు అభివృద్ధి కాకుండా గిరిజనులకు చట్టాలు లేకుండా చేసినవాడు మహానుభావుడు ఎలాగా అవుతాడు అయ్యోరి యానయ్య చెప్పాలి ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసి గిరిజన చట్టాలు పెసా చట్టాలు వైలేషన్ అవుతున్న పట్టించుకోని వారు ఎన్టీఆర్ విగ్రహానికి ఎందుకు సపోర్ట్ చేస్తున్నారు. గిరిజన ప్రాంతములో గిరిజనేతరులకు ఎలాంటి చట్టాలు లేవు 1359 పస్లీ గిరిజన చట్టం ప్రకారం ఓసీ బీసీ యఫ్ సి కులాల గిరిజనేతరులను నిషేదింపబడినారు ఈ ప్రాంతాన్ని ఈ ప్రాంతం యొక్క చట్టాలను దృష్టిలో పెట్టుకొని మాట్లాడితే బాగుంటుంది లేకుంటే మికు రాజకీయ భవిష్యత్తు ఉండదు ఆదివాసులను అడ్డుపెట్టుకొని ఆదివాసి గిరిజనుల హక్కులు చట్టాలను తుంగలో తొక్కి రాజకీయం చేయాలని చూస్తే ఆదివాసి సంఘాలుగా చూస్తూ ఊరుకోం అంటున్న మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు గొప్ప వీరయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈసం యాదయ్య, మన్య సీమ జిల్లా ఉపాధ్యక్షులు ఆక తిరుమల్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి తోలేం సుధాకర్, మన్య సీమ జిల్లా నాయకులు పున్నెం రాములు, గొప్ప చంద్రకాంత్, చాద హరిబాబు, మన్యసీమ మంగపేట మండల అధ్యక్షులు తాటి నాగరాజు, మన్య సీమ మండల నాయకులు జబ్బ నరేష్, చీమల నాగభూషణం, కొమరం రవికుమార్, తదితరులు పాల్గొన్నారు

# పారాక్వాట్ డైక్లోరైడ్ (గడ్డి మందు)పై పూర్తి నిషేధం విధించాలి

**లోక్‌సభలో ఎంపీ కడియం కావ్య డిమాండ్**

**గడ్డి మందు పర్యావరణం, ఆరోగ్యానికి అత్యంత ప్రమాదకరం**

**ఆత్మహత్యలకు ఆయుధంగా మారిన పారాక్వాట్ ..... నిషేధమే దినికి పరిష్కారం**

**పారాక్వాట్‌తో రైతులు, ప్రజల ప్రాణాలకు ముప్పు**

**ఐఎంఏ సహా వైద్య వర్గాల నుంచి గడ్డి మందు నిషేధానికి బలమైన మద్దతు పెరిగిందిలి**

**ప్రాణాంతక గడ్డి మందుపై కేంద్రం తక్షణ చర్యలు తీసుకోవాలి**

**న్యూఢిల్లీ / జై భీమ్ న్యూస్ :**

దేశవ్యాప్తంగా తీవ్ర ఆరోగ్య, పర్యావరణ ప్రమాదాలకు కారణమవుతున్న పారాక్వాట్ డైక్లోరైడ్ (గడ్డి మందు) అనే అత్యంత ప్రమాదకర హెర్బిసైడ్‌పై తక్షణమే పూర్తి నిషేధం విధించాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కేంద్ర ప్రభుత్వాన్ని లోక్‌సభలో డిమాండ్ చేశారు. శుక్రవారం పార్లమెంట్ జీరో అవర్‌లో ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ ఎంపీ ఆందోళన వ్యక్తం చేశారు. పారాక్వాట్ డైక్లోరైడ్ (గడ్డి మందు) వినియోగం వల్ల నేల, నీరు, ఇసుక తీవ్రంగా కాలుష్యం అవుతున్నాయని, దీని ప్రభావం వ్యవసాయ వ్యవస్థలపై తీవ్రమవుతోందని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేశారు. ఇది కేవలం పర్యావరణానికే కాకుండా ప్రజల ఆరోగ్యానికి కూడా ప్రాణాంతక ముప్పుగా మారిందని హెచ్చరించారు. అత్యంత ఆందోళనకర విషయం ఏమిటంటే, ఈ రసాయనం గ్రామీణ ప్రాంతాల్లో ఆత్మహత్యలకు "మరణాయుధం"గా మారిందని ఎంపీ పేర్కొన్నారు. పారాక్వాట్ సేవించిన సందర్భాల్లో దాదాపు 100 శాతం మరణాలు సంభవిస్తున్నాయని, దీనికి ఇప్పటివరకు సమర్థవంతమైన యాంటిడోట్ లేకపోవడం పరిస్థితిని మరింత విషమం చేస్తోందని అన్నారు. తెలంగాణలోని వరంగల్ సహా పలు జిల్లాల్లో ఇది ఆత్మహత్యలకు సులభంగా అందుబాటులో ఉండే ప్రమాదకర సాధనంగా మారిందని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు, పర్యావరణం, సామాన్య ప్రజల ప్రాణాలను కాపాడేందుకు పారాక్వాట్ డైక్లోరైడ్ (గడ్డి మందు) తయారీ, విక్రయం, వినియోగంపై సంపూర్ణ నిషేధం విధించాలని ఎంపీ కేంద్రాన్ని కోరారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (×హీూ) తెలంగాణ సహా పలువురు వైద్య నిపుణులు, ప్రజాప్రతినిధులు కూడా ఇదే అంశంపై ఇప్పటికే హెచ్చరికలు జారీ చేస్తూ నిషేధం కోసం ఒత్తిడి తెస్తున్నారని ఎంపీ గుర్తుచేశారు. ప్రమాదకర రసాయనాలకు బదులుగా సురక్షిత ప్రత్యామ్నాయాలను ప్రోత్సహించడంతో పాటు అవగాహన కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉందని కేంద్ర ప్రభుత్వాన్ని ఎంపీ డా.కడియం కావ్య కోరారు.



# జిల్లా వ్యాప్తంగా శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొన్న ఇనగాల వెంకట్రామ్ రెడ్డి







**హన్మకొండ, 27 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి జిల్లాలో విస్తృతంగా పర్యటిస్తూ పలు ఆలయాల్లో నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహోత్సవాల్లో పాల్గొన్నారు. భక్తి శ్రద్ధలతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆశీర్వాదాలు పొందారు. మొదటగా పరకాల మండలం మల్లక్కపేట గ్రామంలోని శ్రీ భక్తాంజనేయ ఆలయాన్ని సందర్శించిన ఆయనకు అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం జరిగిన సీతారాముల కళ్యాణంలో పాల్గొని స్వామివారికి వస్త్రాలు సమర్పించారు. తర్వాత గుడెప్పాడు గ్రామంలోని ప్రాచీన రామాలయం, ఆత్మకూరు లోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయాల్లో నిర్వహించిన కళ్యాణాల్లో పాల్గొన్నారు. తదుపరి గీసుగొండ మండలం శాయంపేట గ్రామ రామాలయంలో జరిగిన కళ్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంగెం మండలంలోని నల్లబెల్లి ఆంజనేయ స్వామి దేవాలయం, మొండ్రాయి హనుమాన్ దేవాలయం, ముమ్మిడివరం, ఎల్గూర్ స్టేషన్ ప్రాంతాల్లోని హనుమాన్ ఆలయాల్లో జరిగిన వేడుకలకు హాజరై భక్తులతో కలిసి దర్శనాలు చేసుకున్నారు. అలాగే వరంగల్ నగరంలోని ఓ-సిటీలో ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సీతారాముల కళ్యాణ వేడుకల్లో కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓ-సిటీతో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ, కుడా చైర్మన్‌గా ఆ ప్రాంతాన్ని మోడల్ కాలనీగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి కాలనీ అభివృద్ధి చెందాలన్నదే లక్ష్యమని తెలిపారు. ఈ సందర్భంగా ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ, శ్రీరాముడు చూపిన ధర్మమార్గం సమాజానికి ఆదర్శమని పేర్కొన్నారు. సీతారాముల కళ్యాణాన్ని దర్శించడం అదృష్టమని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఆర్య వైశ్య సంఘం ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఆదివాసీ చట్టలకు విరుదంగా విగ్రహాలు పెట్టొద్దు







### ఆదివాసి ప్రజాసంఘాల( జేఏసీ) మండల అధ్యక్షులు పోలేబోయిన ఆదినారాయణ

**మంగపేట మార్చి 27: జైభీమ్ న్యూస్**

ఆదివాసి గిరిజన చట్టాలకు జీవోలకు విరుద్ధంగా పనిచేస్తున్న. పొదుమూరు గ్రోమోర్ సెంటర్ పక్కన నందమూరి తారక రామారావు విగ్రహం ఆదివాసుల ఆదివాసి చట్టాలకు వ్యతిరేకంగా. మంగపేట ఏజెన్సీ సుప్రీంకోర్టులో కేసు వేసిన గిరిజనేతరులకు మద్దతు తెలుపుతున్న ఆదివాసులకు ఆదివాసి మునగడకు మద్దతు తెలిపినట్టా? గిరిజనేతలకు మద్దతు తెలిపినట్టా? 26-03-2026 నాడు ఆదివాసీలు పత్రిక ప్రకటన ఇచ్చిన ఆదివాసులు ఆత్మ పరిశీలన చేసుకోవాల్సింది. ములుగు జిల్లా మంగపేట మండలంలోని 26/3/2026 రోజున పత్రికలో ఎన్టీఆర్ విగ్రహంపై వివాదం. ఆదివాసీ ప్రజా సంఘలు జేఏసీ ఖండిస్తున్నాం పద్మార్ రెవెన్యూ గ్రామం శివారు సర్వేనెంబర్ 95,96,లో ముక్తి పొట్టి ముక్తి బుచ్చయ్య ముక్తి పాపయ ఆదివాసి గిరిజన పట్టా భూములలో ఎన్టీఆర్ విగ్రహాన్ని నిర్మించుడు సరైనది కాదు. అసలు గెలిచే నేత్రల విగ్రహాలు పెట్టడానికి. పిసా గ్రామ సభ అనుమతి గాని గ్రామపంచాయతీ అనుమతులు గాని ఇవ్వలేదని బహిరంగంగా లిఖితపూర్వంగా ఆర్టిఏ ద్వారా తీసుకోవడం జరిగింది అలాంటి అనుమతులు ఇవ్వలేదని. మండల పరిషత్ కార్యాలయం మంగపేట వారు మంగపేట తహసీల్దార్ కార్యాలయం కానీ ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని లిఖితపూర్వకంగా తెలియజేయడం జరిగింది. గిరిజన పట్టా దారుని వద్ద కొనుగోలు చేయకుండా గిరిజనులను అడగకుండా దౌర్జన్యంగా మోసం చేసి బెదిరించి ఎన్టీఆర్ విగ్రహం పెట్టడం సరైనది కాదు. మంగపేట మండలంలోని మా ఆదివాసి సోదరులైన. ఎన్టీ రామారావు విగ్రహం పెట్టవలసిందిగా పత్రిక ప్రకటన ద్వారా తెలియజేసిన ఆదివాసులు ఆలోచన ధోరణి మార్చుకోవాల్సింది ఎందుకనగా మన మంగపేట కేసు హైకోర్టు వారు ఏజెన్సీ అని తీర్పు ఇచ్చినారు. కానీ దాని సవాలు చేస్తూ మన గిరిజనేతర సోదరులైన మంగపేట మండలం గిరిజనేతర్లు ఛాలెంజ్ చేస్తూ సుప్రీంకోర్టులో కేసు వేసినారు అంటే? గిరిజనేతర్లు మన ఆదివాసులకు సహకరించినట్టా? మన అభివృద్ధికి అడ్డుపడినట్టా? దయచేసి పత్రిక ప్రకటన ఇచ్చిన మా ఆదివాసులు ఆత్మ పరిశీల చేసుకోవాల్సిందిగా. ఆదివాసి ప్రజా సంఘాల జేఏసీ.తరఫున నిరసన. హెచ్చరిక తెలియజేయడం జరిగింది.గిరిజనేతరులకు కొమ్ము కాస్తున్నాడు ఎన్టీఆర్ ఏపి రాష్ట్ర ముఖ్యమంత్రిగా 1986 ఐటీడీఏ లు ఎన్టీఆర్ ఏర్పాటు చేయలేదు. ఇక్కడ మన ఆదివాసులు ఆలోచన చేయవలసిందిగా కుమరం భీం పోరాట ఫలితంగా ఆదివాసులపై పరిశోధన చేసిన హైమాండర్ సలహాలు సూచన వలన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఐటీడీఏ లు స్థాపించారు గిరిజన పట్టా భూములు గిరిజన చట్టాలు 1/59,1/70, పెసా చట్టం 1998,2011, గిరిజన చట్టాల జోలికి వస్తే. మా సోదరులైన గిరిజనేత్రులు నందమూరి తారక రామారావు విగ్రహం ఏర్పాటు ఆలోచనని మానుకోవాలి.మీకు ప్రభుత్వాలు అనుమతులు గాని ములుగు జిల్లా కలెక్టర్ నుండి అనుమతులు గాని.స్థానిక తహసీల్దార్ ఆఫీస్ అనుమతులు గాని. స్థానిక గ్రామపంచాయతీ అనుమతులు గాని లేవు. మీరు అనుమతులు లేకుండా కట్టినచో ప్రారంభోత్సవాలు చేసినచో మాఆదివాసీ ప్రజా సంఘాల తరఫున రాబోయే రోజుల్లో ప్రశ్నార్ధకంగా విగ్రహాలు నిలిపి స్థలంలో పోరాటాలు జరుగుతాయి? మీరు ఏజెన్సీ ఏరియాలో విగ్రహాలు ఏర్పాటుకు ఎలాంటి అనుమంతులు లేవు.మీకు అనుమతులు ఉండేదంటే స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఓపెన్ ఛాలెంజ్ ప్రజల సమక్షంలో బహిరంగ చర్చకు మేము సిద్ధం.సవాల్ చేయడానికి రెడీగా ఉన్నాము మీరు అనుమతులు ఉన్నవి అనుకుంటే ఈ చర్చకు మీరు సిద్ధమేనా? మంగపేట ఆదివాసి ప్రజా సంఘాల జేఏసీ తరఫున తీవ్రంగా నిరసన తెలియజేస్తూ హెచ్చరిక జారీ చేస్తున్నాం?గిరిజనులకు గిరిజన చట్టాలకు వ్యతిరేకంగా పనిచేస్తు ఆదివాసీలు రాజకీయ పార్టీలు ఆదివాసి గిరిజన ప్రాంతాన్ని గిరిజన జాతుల అభివృద్ధి కాకుండా అడ్డుపడుతున్నారు నాయకులు ఆదివాసుల అభివృద్ధి అడ్డుపడడం ఇష్టం లేదు ఎన్టీఆర్ విగ్రహం పెట్టడం వల్లన ఆదివాసి గిరిజన గ్రామం గంపోనిగూడెంలో తేదీ 2025 న కురిసిన వర్షాలకు ఇండ్లన్నీ నీట మునిగాయి పత్రికా ప్రకటన ఇచ్చిన ఆదివాసులకు తెలియదా తెలియదా మొన్న పంచాయతీ రాజ్ రూరల్ డెవలప్మెంట్ ద్వారా మంజూరైన నిధులు సిసి రోడ్లు ఏ ఒక్క ఆదివాసి గూడెలకు గ్రామాలకు ఇవ్వలేదు ఇట్టి విషయంపై ఏ రోజు ఆదివాసి గుడెల గ్రామాల అభివృద్ధి కొరకు మాట్లాడినటువంటి వారు కాదు గిరిజనేతరులను ఒప్పియడానికో మెప్పియ్యడానికో గిరిజన చట్టాలను తాకట్టు పెట్టడానికి తప్ప ఏ రోజు ఆదివాసుల పక్షాన మాట్లాడిన దాకా లెవు తను రాజకీయం చేస్తే చేసుకొని కానీ ఆదివాసుల జోలికి ఆదివాసుల హక్కుల జోలికి చట్టాల జోలికి వస్తే ఆదివాసి సంఘాలుగా ఊరుకునే ప్రసక్తే లేదు.పార్టీలో పదవుల కన్నా ఆదివాసి అస్తిత్వం ముఖ్యం ఈ కార్యక్రమంలో ఆదివాసీ ప్రజాసంఘాల జేఏసీ నాయకులు అన్నెబోయిన సమ్మయ్య. కొమరం రవికుమార్. తదితరులు పాల్గొన్నారు

# భోజనంలో బల్లి కలకలం

### భీమారం శశాంక్ హాస్టల్‌లో అవ్యవస్థలు, అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం

**హన్మకొండ, 27 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

భీమారం ప్రాంతంలోని ఎస్‌వీఎస్ కళాశాల సమీపంలో ఉన్న శశాంక్ బాయ్స్ ప్రైవేట్ హాస్టల్‌లో మరోసారి తీవ్ర నిర్లక్ష్యం బయటపడింది. గురువారం హాస్టల్‌లో విద్యార్థులకు అందించిన భోజనంలో బల్లి కనిపించడం కలకలం రేపింది. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి రావడంతో స్థానికంగా ఆందోళన వ్యక్తమవుతోంది. భోజనంలో బల్లి కనిపించడంతో విద్యార్థులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. వెంటనే హాస్టల్ నిర్వాహకులను ప్రశ్నించినప్పటికీ, వారు పరిస్థితిని సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. అయితే విద్యార్థులు అసంతృప్తి వ్యక్తం చేస్తూ సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశారు. సమాచారం అందుకున్న ఫుడ్ ఇన్స్పెక్టర్ హాస్టల్‌కు చేరుకుని భోజనాన్ని పరిశీలించారు. అనంతరం నిర్వాహకులపై సుమారు రూ.15 వేల జరిమానా విధించినట్లు తెలిసింది. ఈ హాస్టల్‌పై ఇది మొదటి వివాదం కాదని తెలుస్తోంది. గతంలో కూడా గంజాయి వ్యవహారంతో సంబంధం ఉన్న ఘటనలో పోలీసులు కొందరిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. అయినప్పటికీ, హాస్టల్ నిర్వహణలో ఎలాంటి మార్పులు లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇంకా హాస్టల్‌కు సరైన పేరుతో బోర్డు లేకపోవడం, కనీస పరిశుభ్రత ప్రమాణాలు పాటించకపోవడం వంటి అంశాలు విద్యార్థుల ఆరోగ్యానికి ముప్పుగా మారుతున్నాయి. జిల్లా ఆహార భద్రత శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించినప్పటికీ, కేవలం రూ.12 వేల నుంచి రూ.15 వేల వరకు జరిమానాలతో సరిపెట్టడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. హాస్టల్‌ను సీజ్ చేయకుండా, కఠిన చర్యలు తీసుకోకుండా అధికారులు తూతూ మంత్రంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. కొంతమంది అధికారులు మామూలు రూపంలో లావాదేవీలు జరిపి హాస్టల్‌పై చర్యలు తీసుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవలి కాలంలో ఆహార భద్రత అధికారుల తనిఖీలపై ప్రజల్లో అనుమానాలు పెరుగుతున్నాయి. ప్రజల ఆరోగ్యంతో సంబంధం ఉన్న ఇలాంటి అంశాల్లో నిర్లక్ష్యం ప్రదర్శించడం బాధ్యతారాహిత్యమని, ఇలాంటి హాస్టళ్లపై కఠిన చర్యలు తీసుకోకపోతే ప్రజల ప్రాణాలతో చెలగాటమాడినట్లేనని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే అధికారులు స్పందించి శశాంక్ హాస్టల్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే హాస్టల్‌ను తక్షణమే సీజ్ చేసి పూర్తి స్థాయి తనిఖీలు నిర్వహించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనపై ఆహార భద్రతాధికారి బ్రహ్మాజీ స్పందిస్తూ, నియమాలకు విరుద్ధంగా నడుస్తున్న హాస్టళ్లపై కఠిన చర్యలు తీసుకుంటాం. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రత్యేక తనిఖీలు చేపడతాం అని తెలిపారు. ఈ నేపథ్యంలో, అధికారులు ఎలా స్పందిస్తారో, విద్యార్థుల ఆరోగ్య భద్రతకు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది.



# రాంనగర్‌లో కేవీపీఎస్ అత్యవసర సమావేశం

### సుప్రీంకోర్టు తీర్పుపై పునఃసమీక్ష కోరుతూ డిమాండ్



**హన్మకొండ, మార్చి 27 (జై భీమ్ న్యూస్)**

సుప్రీంకోర్టు తాజాగా ఇచ్చిన తీర్పు రాజ్యాంగ మౌలిక సూత్రాలకు విరుద్ధమని పేర్కొంటూ, దానిని పూర్తి స్థాయి బెంచ్ ద్వారా పునఃసమీక్షించాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ డిమాండ్ చేశారు. రాంనగర్‌లోని కేవీపీఎస్ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య అధ్యక్షతన నిర్వహించిన అత్యవసర సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మంద సంపత్ మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీలు క్రైస్తవ మతంలోకి మారితే రిజర్వేషన్లు మరియు రక్షణ చట్టాల ప్రయోజనాలు కోల్పోతారని సుప్రీంకోర్టు ఇచ్చిన తాజా తీర్పు సామాజిక న్యాయానికి విరుద్ధమని విమర్శించారు. మతం మారినంత మాత్రాన వ్యక్తి సామాజిక స్థితి మారదని, వాస్తవానికి క్రైస్తవ మతంలో కూడా కుల ఆధారిత విభజనలు కొనసాగుతున్నాయని ఆయన అన్నారు. గతంలో బాపట్ల జిల్లా పిట్టలవాని పాలెం గ్రామంలో పాస్టర్‌గా పనిచేస్తున్న చింతాడ ఆనంద్‌పై జరిగిన దాడి ఘటనను ప్రస్తావిస్తూ, అతనిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలని చేసిన ఫిర్యాదును హైకోర్టు కొట్టివేయడం అన్యాయమని పేర్కొన్నారు. అనంతరం సుప్రీంకోర్టు కూడా ఆ తీర్పును సమర్థించడం విచారకరమని తెలిపారు. మత స్వేచ్ఛ, వ్యక్తిగత స్వాతంత్ర్యానికి ఈ తీర్పు భంగం కలిగిస్తోందని, కింది వర్గాల ప్రజలు సామాజిక వివక్షల నుంచి బయటపడటానికి మత మార్పిడిని ఆశ్రయిస్తున్నారనే వాస్తవాన్ని సుప్రీంకోర్టు పరిగణనలోకి తీసుకోలేదని విమర్శించారు. ఈ తీర్పు వల్ల ఇప్పటికే వెనుకబడిన వర్గాల అభివృద్ధి మరింత దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తన విధానాల ద్వారా ఎస్సీ వర్గాల హక్కులను కుదించే ప్రయత్నం చేస్తోందని ఆరోపిస్తూ, ఈ తీర్పు కూడా అదే దిశగా ఉందని అన్నారు. సుప్రీంకోర్టు ఈ అంశాన్ని పూర్తిస్థాయి బెంచ్‌కు అప్పగించి పునఃసమీక్షించాలని డిమాండ్ చేశారు. లేదంటే కేవీపీఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో కేవీపీఎస్ జిల్లా మాజీ అధ్యక్షులు మంద మల్లేశం, జిల్లా నాయకులు ఇస్లావత్ రవీందర్, బోడ నర్సింగం, జంపాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం శ్రీ సీతారాముల కళ్యాణం ఘనంగా 351 కోట్లతో దేవాలయ అభివృద్ధికి శ్రీకారం



**భద్రాచలం, 27 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో సీతారాముల కళ్యాణ వేడుకలు ఆద్యంతం వైభవోపేతంగా నిర్వహించబడ్డాయి. తెలంగాణ ఆధ్యాత్మిక వైభవాన్ని ప్రతిబింబించేలా జరిగిన ఈ వేడుకలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా భద్రాచలం దేవాలయ పునరాభివృద్ధి మాస్టర్ ప్లాన్‌లో భాగంగా రూ.351 కోట్లతో చేపట్టనున్న తొలి దశ అభివృద్ధి పనులకు, గోదావరి పుష్కర ఘాట్ల నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కొండా సురేఖ, వాకిటి శ్రీహరితో కలిసి రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, 2027లో జరగనున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని భద్రాచలం అభివృద్ధి పనులను ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. మొత్తం రూ.568 కోట్లతో మూడు దశల్లో పనులు చేపట్టనున్నట్లు, రెండో దశకు రూ.108 కోట్లు కేటాయించనున్నట్లు తెలిపారు. భద్రాచలాన్ని “దక్షిణ అయోధ్య”గా, అంతర్జాతీయ స్థాయి ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని వెల్లడించారు. శ్రీ సీతారామచంద్రుల ఆశీస్సులతో అభివృద్ధి పనులు సజావుగా పూర్తవాలని, రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, తెలంగాణ సుభిక్షంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యేలు తెల్లం వెంకటేశ్వరరావు, పాయం వెంకటేశ్వర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఆ గుణాలే శ్రీరామరక్ష... రామ్ చరణ్‌కు బర్త్ డే విషెస్ తెలిపిన పవన్ కల్యాణ్

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

ప్రముఖ యువ కథానాయకుడు, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్‌కు ఆయన బాబాయ్, జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు పవన్ ఓ ప్రకటన విడుదల చేశారు. నటన పట్ల రామ్ చరణ్‌కు ఉన్న అంకితభావాన్ని కొనియాడారు. ప్రతి చిత్రాన్ని తపనతో చేస్తాడని ప్రశంసించారు. “హ్యాపీ బర్త్ డే రామ్ చరణ్! ప్రముఖ యువ కథానాయకుడు రామ్ చరణ్ కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. నటన పట్ల అంకిత భావం కలిగిన రామ్ చరణ్ ప్రతి చిత్రాన్ని తపనతో చేస్తారు. కుటుంబ బంధాలకు విలువనిస్తూ పెద్దల పట్ల గౌరవం కనబరుస్తూ, సహచర నటులు, సాంకేతిక నిపుణులు, దర్శకులు, రచయితలతో మర్యాదగా మెలుగుతారు. ఆధ్యాత్మిక చింతన మెండుగా ఉంది. ఇవే రామ్ చరణ్ కు ఎల్లవేళలా శ్రీరామరక్ష. రామ్ చరణ్ కు మరిన్ని విజయాలు, సంపూర్ణ ఆనందాన్ని ఇవ్వాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను” అంటూ పవన్ తన ప్రకటనలో పేర్కొన్నారు.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# సీతారాముల కళ్యాణాల్లో భక్తిశ్రద్ధలతో ఎర్రబెల్లి స్వర్ణ సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యం

**హన్మకొండ, 27 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**





శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని హనుమకొండలోని పలు ప్రాంతాల్లో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ పాల్గొని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొదటగా బాలసముద్రం ప్రాంతంలోని మల్లికాంబ మనోవికాస కేంద్రంలో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో ఎర్రబెల్లి స్వర్ణ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మానసిక దివ్యాంగులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం అన్నదానం కార్యక్రమంలో భాగంగా వారికి స్వయంగా భోజనాలు వడ్డించారు. దివ్యాంగులతో స్నేహపూర్వకంగా మెలిగి, వారికి ధైర్యం, ఆత్మవిశ్వాసం నింపేలా మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన గౌరవం, అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత మన అందరిపైన ఉందని తెలిపారు. మానసిక దివ్యాంగుల సంరక్షణ, అభివృద్ధి కోసం ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు, సామాజిక కార్యకర్తలు సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. పండుగల సందర్భాల్లో అనాథలు, దివ్యాంగులు, అవసరమైన వారికి తోడుగా నిలవడం ప్రతి ఒక్కరి కర్తవ్యమని పేర్కొన్నారు. శ్రీరామ నవమి సందేశమైన ధర్మం, న్యాయం, సేవా భావాన్ని జీవితంలో ఆచరించాలని పిలుపునిచ్చారు. తరువాత ఎక్సైజ్ కాలనీ, సుబేదారి ప్రాంతంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో ఎర్రబెల్లి స్వర్ణ-వరదరాజేశ్వర్ రావు దంపతులు పాల్గొన్నారు. వేద మంత్రోచ్చారణల మధ్య జరిగిన ఈ వేడుకలు అత్యంత వైభవంగా కొనసాగాయి. ఈ సందర్భంగా వారు ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ సీతారాముల దివ్య ఆశీర్వాదాలు పొందారు. అనంతరం మాట్లాడుతూ, శ్రీ రామనవమి పర్వదినం ప్రతి ఇంటిలో ఆనందం, శాంతి, సౌభాగ్యాలను నింపాలని ఆకాంక్షించారు. శ్రీరామచంద్రుని కృపాకటాక్షాలు రాష్ట్ర ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు. సమాజంలో ధర్మం, నీతి, సత్యం విలువలు పెంపొందాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో నిర్వాహకులు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు





**వరంగల్ జిల్లా/మామునుర్, 27 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

మామునూర్ 4వ బెటాలియన్ లోని ముత్యాలమ్మ దేవాలయం నందు అంగరంగ వైభోగంగా నిర్వహిస్తున్న శ్రీ సీతారాములు కళ్యాణ మహోత్సవం లో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు. శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని తిలకించిన అనంతరం ప్రధాన అర్చకులు ఆశీర్వచనం చేసి స్వామి వారి తీర్థప్రసాదాలు ఎమ్మెల్యే నాగరాజుకి అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం వంటి పవిత్ర కార్యక్రమాలు మన సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని ప్రతిబింబిస్తాయని తెలిపారు. సత్యం, ధర్మం, న్యాయం అనే విలువలను జీవన విధానంగా తీసుకుని ముందుకు సాగిన శ్రీరాముడు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయుడని అన్నారు. ప్రజల సంక్షేమం, సమాజంలో సౌహార్దం, శాంతి నెలకొనడానికి ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ శ్రీరాముని బాటలో నడుస్తూ కర్తవ్యపాలన, నిజాయితీ, సేవాభావంతో జీవించాలని సూచించారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో జీవించాలని శ్రీ సీతారామచంద్ర స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. ముఖ్యంగా వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలపై స్వామివారి కృప ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. అలాగే పవిత్ర శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని వర్ధన్నపేట నియోజకవర్గ, రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, స్థానిక ప్రజలు, పోలీస్ మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి సందర్భంగా వృద్ధులకు ధోతీలు పంపిణీ



**హన్మకొండ, 27 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో నివసిస్తున్న వృద్ధులకు ధోతీలు (పంచలు), పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ఎల్తూరి సాయికుమార్ నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పండుగ రోజుల్లో వృద్ధులు బయటకు వచ్చి ఆనందంగా జరుపుకోలేని పరిస్థితుల్లో ఉన్నందున వారికి సంతోషాన్ని పంచేందుకు ఈ చిన్న సహాయాన్ని అందించినట్లు తెలిపారు. వృద్ధుల ముఖాల్లో చిరునవ్వులు చిగురించేలా, వారికి అవసరమైన సహాయాన్ని అందించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు. పండుగ సందర్భంగా సమాజానికి సేవ చేయడం ద్వారా నిజమైన ఆనందం లభిస్తుందని ఆయన అన్నారు. స్వేరోస్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ (ఐపీఎస్, రిటైర్డ్) సూచనలు, సలహాల మేరకు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వేరో స్టూడెంట్స్ యూనియన్ సభ్యులు, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## గాయకుడిగా మారిన బండి సంజయ్.. ఆరెస్సెస్ గీతాలాపన

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆరెస్సెస్)ను స్థాపించి వందేళ్లు పూర్తయిన నేపథ్యంలో కేంద్రమంత్రి బండి సంజయ్ గాయకుడి అవతారమెత్తారు. సంఘ్ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంతో ఆ సంస్థ గీతాలను ఆలపించారు. ఇందుకు సంబంధించిన ప్రోమో తాజాగా విడుదలైంది. ఇప్పుడీ ప్రోమో వైరల్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. శ్రీరామ నవమి సందర్భంగా నేడు (శుక్రవారం) ఈ పాటలను కరీంనగర్‌లో విడుదల చేయనున్నారు. బండి సంజయ్ పాడిన పాటలకు వందేమాత్రం శ్రీనివాస్ సంగీతం అందించినట్టు తెలిసింది. బండి పాటకు నెటిజన్ల నుంచి మంచి స్పందన వస్తోంది. ఆయన స్వరం బాగుందని ప్రశంసిస్తున్నారు.

## హనుమకొండలో జల వనరుల అభివృద్ధిపై ఉన్నత స్థాయి చర్చలు

దేవాదుల ప్రాజెక్టు పరిశీలన





**హన్మకొండ, 27 మార్చి 2026 (జై భీమ్ న్యూస్)**

హనుమకొండలోని హరిత కాకతీయ హోటల్‌లో శుక్రవారం భారత ప్రభుత్వ జల శక్తి మంత్రిత్వ శాఖ కార్యదర్శి వి.ఎల్. కాంతా రావు, ఐఏఎస్‌ను జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పుష్పగుచ్ఛం అందజేసి ఆత్మీయంగా స్వాగతం పలికారు. ఈ భేటీలో జల వనరుల సమర్థ వినియోగం, భూగర్భ జలాల సంరక్షణ, నీటి నిల్వ సామర్థ్యాల పెంపు వంటి కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. అలాగే జిల్లాలో నీటి వనరుల అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలు, భవిష్యత్ కార్యాచరణపై పరస్పరం అభిప్రాయాలు పంచుకున్నారు. అనంతరం జల శక్తి మంత్రిత్వ శాఖ కార్యదర్శి వి.ఎల్. కాంతా రావు హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలం దేవన్నపేట శివారులోని దేవాదుల పంప్ హౌస్‌ను పరిశీలించారు. అలాగే ధర్మసాగర్ రిజర్వాయర్, సౌత్ మెయిన్ కెనాల్‌ను సందర్శించి ప్రాజెక్టు పురోగతిని సమీక్షించారు. దేవన్నపేట పంప్ హౌస్, ధర్మసాగర్ సౌత్ మెయిన్ కెనాల్‌కు సంబంధించిన వివరాలను అధికారులు కార్యదర్శికి వివరించారు. ప్రాజెక్టుకు సంబంధించిన భూ సేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్ అండ్ ఆర్ కమిషనర్ శివకుమార్ నాయుడు, కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖ సీనియర్ జాయింట్ కమిషనర్ కుల్దీప్ సింగ్, సీడబ్ల్యూసీ డైరెక్టర్ శ్రీనివాస్, జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, ఈఎన్సీ జనరల్ రమేష్ బాబు, చీఫ్ ఇంజనీర్ సుధీర్, ఇరిగేషన్ ఎస్‌ఈ రాం ప్రసాద్, ఈఈలు సీతారాం, మంగీలాల్, ఆర్డీవో రాథోడ్ రమేష్, జిల్లా సాగునీటిపారుదల శాఖ అధికారి రామ్మోహన్, మెగా ప్రాజెక్టు మేనేజర్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు. జిల్లాలో నీటి సంరక్షణ చర్యలకు ఈ సందర్శన మరింత వేగం తీసుకువస్తుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## తీన్మార్ మల్లన్న కీలక నిర్ణయం

### పాదయాత్ర చేపడుతున్నట్లు ప్రకటన

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

తెలంగాణ రాజకీయాల్లో సంచలనాలకు కేంద్ర బిందువైన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కీలక ప్రకటన చేశారు. జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పాదయాత్ర చేపడుతున్నట్లు ప్రకటించారు. తీన్మార్ మల్లన్న నేతృత్వంలోని 'తెలంగాణ రాజ్యాధికార పార్టీ' (ర్రా) ఈ యాత్రను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. కేవలం ఒక నిరసనగా కాకుండా, బీసీలకు, వెనుకబడిన తరగతులకు రాజకీయ అధికారం దక్కాలనే ప్రధాన అజెండాతో ఈ యాత్ర సాగనుంది. గ్రామగ్రామాన పర్యటించి బీసీల సమస్యలను తెలుసుకోవడమే కాకుండా, రాజకీయ సాధికారతకు అవసరమైన మద్దతను కూడగట్టడమే లక్ష్యంగా పాదయాత్ర కొనసాగనుంది. జూన్ 2న ప్రారంభం కానున్న ఈ సుదీర్ఘ పాదయాత్రకు సంబంధించి ఇప్పటికే రూట్ మ్యాప్ సిద్ధమైంది. ఏ జిల్లా నుంచి యాత్ర మొదలవుతుంది, ఏయే దశల్లో ఎన్ని కిలోమీటర్లు సాగుతుంది అనే పూర్తి వివరాలు త్వరలోనే అధికారికంగా వెల్లడి కానున్నాయి.

## గుండ్లసింగారం, భీమారం గ్రామాల్లో ఎన్ఎస్ఎస్ సేవా స్ఫూర్తి

శ్రీరామనవమి ఉత్సవాల్లో విద్యార్థుల సేవలు



**హన్మకొండ, 27 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

కాకతీయ యూనివర్సిటీ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ×, ×× ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏడు రోజుల ప్రత్యేక శిబిరం ఉత్సాహభరితంగా కొనసాగుతోంది. ఈ శిబిరంలో భాగంగా ఐదవ రోజు గుండ్లసింగారం, భీమారం గ్రామాల్లో నిర్వహించిన శ్రీరామనవమి ఉత్సవాలు విశేషంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ విద్యార్థి స్వచ్ఛంద సేవకులు చురుకుగా పాల్గొని తమ సేవా తత్వాన్ని చాటుకున్నారు. దేవాలయ పరిసరాల్లో అంకితభావంతో సేవలందిస్తూ అన్నదాన కార్యక్రమం నిర్వహణలో కీలక పాత్ర పోషించారు. అలాగే పూజా కార్యక్రమాలు సజావుగా సాగేందుకు క్రమశిక్షణతో సహకరిస్తూ భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించారు. భక్తులకు మార్గనిర్దేశనం చేయడం, క్యూలైన్ల నిర్వహణ, పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వడం వంటి సేవల ద్వారా విద్యార్థులు తమ బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించారు. వారి నిస్వార్థ సేవాభావం సామాజిక సేవా స్ఫూర్తితో పాటు భక్తి పరమైన ఆత్మను ప్రతిబింబించింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా. ఎం. సౌజన్య, డా. డి. శైలజ, డా. హెచ్. లక్ష్మి, బాబురావు పాల్గొని విద్యార్థుల సేవా నిబద్ధతను అభినందించారు. సమాజానికి ఆదర్శంగా నిలిచే విధంగా ఈ సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని వారు పేర్కొన్నారు. మొత్తానికి, ఈ ప్రత్యేక శిబిరం ఐదవ రోజు కార్యక్రమాలు విజయవంతంగా, ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడుతూ పాల్గొన్న వారందరికీ స్మరణీయంగా నిలిచాయి.

## శ్రీ భద్రకాళి అమ్మవారి ఆలయంలో నాయిని రాజేందర్ రెడ్డి

భద్రకాళి అమ్మవారికి లక్ష పుష్పార్చన పూజను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు



**వరంగల్ / జై భీమ్ న్యూస్ :**

ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు అర్చకులు సంప్రదాయ పద్ధతిలో పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. వేద మంత్రోచ్చారణల మధ్య ఎమ్మెల్యే అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి లక్ష పుష్పార్చన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే , అమ్మవారికి లక్షల సంఖ్యలో పుష్పాలు సమర్పిస్తూ రాష్ట్ర ప్రజల శ్రేయస్సు, సుభిక్షం, సుఖశాంతుల కోసం ప్రార్థనలు చేశారు. ఈ పూజా కార్యక్రమం ఎంతో వైభవంగా, భక్తిశ్రద్ధలతో సాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, భద్రకాళి అమ్మవారి కటాక్షంతో ప్రజలందరికీ ఆరోగ్యం, ఐశ్వర్యం కలగాలని ఆకాంక్షించారు. ప్రాంతీయ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం తాను ఎల్లప్పుడూ కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అల్లుడు విష్ణువర్ధన్ రెడ్డి , ఆలయ అధికారులు, అర్చకులు, స్థానిక నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వరంగల్ పశ్చిమలో వైభవంగా సీతారాముల కళ్యాణం




**ప్రజల శ్రేయస్సు కోసం ప్రార్థనలు**
**దేవాలయాల సందర్శనలో ఎమ్మెల్యే నాయిని**
**లోకక్షేమం కోసం ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే**

**వరంగల్ పశ్చిమ / జై భీమ్ న్యూస్ :**

వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో శ్రీ సీతారాముల కళ్యాణోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించబడ్డాయి. లోకక్షేమం, శాంతి, సమృద్ధి కోసం నిర్వహించే ఈ పవిత్ర వేడుకల్లో నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి  పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే  పలు దేవాలయాలను సందర్శించి, సీతారాముల కల్యాణ మహోత్సవాలలో పాల్గొన్నారు. సంప్రదాయబద్ధంగా అర్చకులు వేదమంత్రాల నడుమ శ్రీ సీతారాముల కల్యాణాన్ని ఘనంగా నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై దివ్యదర్శనం పొందారు. అనంతరం ఎమ్మెల్యే స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, లోకకళ్యాణార్థం జరిగే సీతారాముల కల్యాణం ప్రతి ఇంటికి శుభశాంతులు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఐశ్వర్యంతో ఉండాలని శ్రీ సీతారామచంద్రుల దివ్య ఆశీస్సులు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, కాలనీ పెద్దలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై చైతన్యం





**జక్కలుద్ది పాఠశాలలో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం**
**ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సుజాత**

**వరంగల్, 27 మార్చి 2026(జై భీమ్ క్రైమ్ న్యూస్)**

రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించేందుకు చేపట్టిన అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా వరంగల్ జిల్లాలోని జక్కలుద్ది సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో శుక్రవారం ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కె. సుజాత హాజరై విద్యార్థులకు ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడిన ఇన్స్పెక్టర్ సుజాత, నేటి రోజుల్లో రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం అత్యవసరమని పేర్కొన్నారు. వాహనం నడిపే ప్రతి వ్యక్తి చట్టబద్ధమైన డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ఇది కేవలం చట్టపరమైన బాధ్యత మాత్రమే కాకుండా భద్రతకు కూడా కీలకమని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఇది ప్రాణాలను రక్షించే ప్రధాన రక్షణ సాధనమని చెప్పారు. అలాగే నాలుగు చక్రాల వాహనదారులు సీటు బెల్ట్ ధరించడం ద్వారా ప్రమాద సమయంలో గాయాల తీవ్రతను తగ్గించవచ్చని వివరించారు. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, అలాంటి చర్యలు ప్రాణహానికే కాకుండా చట్టపరమైన శిక్షలకు కూడా దారి తీస్తాయని హెచ్చరించారు. అదేవిధంగా మైనర్లు, లైసెన్స్ లేని వ్యక్తులు వాహనాలు నడపకూడదని, తల్లిదండ్రులు కూడా ఈ విషయంపై జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రతి వాహనానికి సరైన నెంబర్ ప్లేట్లు ఉండటం తప్పనిసరి అని, ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించడం వల్ల జరిమానాలు మాత్రమే కాకుండా ప్రమాదాలు కూడా సంభవించే అవకాశం ఉందని చెప్పారు. విద్యార్థుల్లో చిన్న వయస్సు నుంచే ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంచితే భవిష్యత్తులో బాధ్యతగల పౌరులుగా మారుతారని ఆమె అభిప్రాయపడ్డారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, నియమాలు పాటించడం ద్వారా మన ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు ఆసక్తిగా కార్యక్రమాన్ని వీక్షించి, ట్రాఫిక్ నియమాలపై పలు సందేహాలు అడిగి నివృత్తి చేసుకున్నారు. ఈ అవగాహన కార్యక్రమం విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై చైతన్యం కలిగించి, మంచి స్పందనను పొందింది.

# భద్రకాళీ అమ్మవారి వసంత నవరాత్రి ఉత్సవాలు ముగింపు

## వైభవంగా లక్షపుష్పార్చన, సీతారామ కళ్యాణం



**వరంగల్, 27 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో జరుగుతున్న వసంత నవరాత్రి మహోత్సవాలు తొమ్మిదవ రోజుకు చేరుకుని శుక్రవారం వైభవంగా ముగిశాయి. తొమ్మిదవ రోజు సందర్భంగా ఆలయంలో విశేష పూజలు, అభిషేకాలు, హోమాలు ఘనంగా నిర్వహించగా, భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవారి దర్శనం చేసుకున్నారు. శుక్రవారం ఉదయం సుప్రభాత సేవ, నిత్యాహ్నిక కార్యక్రమాల అనంతరం కల్పోక్త ప్రకారం విశేష జపహోమాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి గులాబీ పూలతో లక్షపుష్పార్చన జరిపి ప్రత్యేక నివేదనలు సమర్పించారు. ఈ లక్షపుష్పార్చనను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి--నీలిమ దంపతుల సౌజన్యంతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ డా. శివసుబ్రహ్మణ్యం, ధర్మకర్తలు గాండ్ల స్రవంతి, పాలడుగుల ఆంజనేయులు, ప్రధానార్చకులు భద్రకాళి శేషులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన చేతుల మీదుగా లక్షపుష్పార్చన క్రతువును నిర్వహించి, అమ్మవారికి పుష్పార్చనలు చేశారు. పూజల అనంతరం శేషవస్త్రాలు, ప్రసాదాలను ఎమ్మెల్యే దంపతులకు అందజేశారు. శుక్రవారం రోజున శ్రీరామ నవమి సందర్భంగా, దశమహావిద్యలలో రెండవ అవతారమైన తారా జన్మోత్సవాన్ని కూడా ఆలయంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం భద్రకాళీ క్షేత్రంలోని హనుమదాలయంలో హనుమంతుడు, సీతారామలక్ష్మణులకు విశేష అభిషేకాలు, అర్చనలు నిర్వహించగా, అనంతరం శ్రీరామ జన్మోత్సవం, చండీ హవనం, మహాపూర్ణాహుతి నిర్వహించారు. ఈ కార్యక్రమాలతో తొమ్మిది రోజులుగా కొనసాగిన వసంత నవరాత్రి మహోత్సవాలు పూర్ణంగా ముగిశాయి. సాయంత్రం 7 గంటలకు దేవాలయ స్నపన మండపంలో ప్రధానార్చకులు భద్రకాళి శేషు ఆధ్వర్యంలో శ్రీ సీతారామ కళ్యాణం అత్యంత వైభవోపేతంగా నిర్వహించబడింది. ఈ కళ్యాణోత్సవాన్ని తిలకించేందుకు వందలాది మంది భక్తులు హాజరై భక్తి పరవశంలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన తెలంగాణ శాసనమండలి సభ్యులు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డికి ధర్మకర్తలు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయంలో ఎండ తీవ్రత వల్ల భక్తులు ఇబ్బంది పడుతున్న విషయాన్ని గమనించిన ఆయన, శాశ్వత ప్రాతిపదికన జర్మన్ పెండల్ టెంట్లు ఏర్పాటు చేయాలని సూచిస్తూ, అందుకు అవసరమైన రూ.10 లక్షల విరాళాన్ని అందజేస్తానని ప్రకటించారు. ఈ పనులను 10 రోజుల్లో పూర్తి చేస్తామని ధర్మకర్తలు హామీ ఇచ్చారు. ఇక భక్తులు స్వయంగా కుంకుమార్చనలు చేసుకునేందుకు పంచలోహాలతో తయారు చేసిన అమ్మవారి పాదపద్మాలను ప్రముఖ వ్యాపారవేత్త బాకరాజు చంద్రశేఖర్ రావు--రాజశ్రీ దంపతులు ఆలయానికి విరాళంగా సమర్పించారు. ఆ పాదపద్మాలకు ఆగమ శాస్త్ర ప్రకారం ప్రతిష్ఠా కార్యక్రమాలు నిర్వహించి ఆలయ అధికారులకు అందజేశారు. గత తొమ్మిది రోజులుగా మహోత్సవాలను విస్తృతంగా కవర్ చేసిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాకు ఆలయ ఈఓ రామల సునీత ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## హన్మకొండలో జల శక్తి కార్యదర్శి వి.ఎల్. కాంతా రావుతో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద భేటీ



**వరంగల్, మార్చి 27, 2026 (జై భీమ్ న్యూస్)**

భారత ప్రభుత్వ జల శక్తి మంత్రిత్వ శాఖ (జల వనరులు, నదీ అభివృద్ధి, గంగా పునరుద్ధరణ విభాగం) కార్యదర్శి వి.ఎల్. కాంతా రావు, ఐఏఎస్ ని శుక్రవారం హన్మకొండలోని హరిత కాకతీయ హోటల్‌లో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాల నేపథ్యంలో ఈ భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద కార్యదర్శి వి.ఎల్. కాంతా రావుకి పుష్పగుచ్ఛం అందజేసి సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం జరిగిన సమావేశంలో జిల్లాలో జల వనరుల ప్రస్తుత స్థితి, సాగునీటి వనరుల వినియోగం, చెరువుల పునరుద్ధరణ, భూగర్భ జలాల పరిరక్షణ, వర్షపు నీటి సంరక్షణ వంటి కీలక అంశాలపై సమగ్రంగా చర్చించారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో నీటి కొరత సమస్యల పరిష్కారం, తాగునీటి సరఫరా మెరుగుదల, సాగునీటి పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయడం వంటి అంశాలపై కార్యదర్శి మార్గదర్శకాలు అందించినట్లు తెలిసింది. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు పురోగతి, వాటి ప్రభావం, భవిష్యత్ ప్రణాళికలపై కూడా సమీక్ష జరిపారు. జిల్లాలో జల వనరుల సమర్థ వినియోగం ద్వారా వ్యవసాయ అభివృద్ధి సాధించడంతో పాటు, నీటి సంరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపు కోసం తీసుకోవాల్సిన చర్యలపై కూడా చర్చించినట్లు సమాచారం. అధికారులు సమన్వయంతో పని చేస్తూ నీటి నిర్వహణలో మెరుగైన ఫలితాలు సాధించాలని కార్యదర్శి సూచించినట్లు తెలిసింది. ఈ సమావేశం జిల్లాలో జల వనరుల అభివృద్ధికి దోహదపడే విధంగా మార్గనిర్దేశం చేసినదిగా భావిస్తున్నారు.

# సార్లూ.... మాకు సాయం చేయండి

**డీన్స్ ,స్టాండింగ్ కమిటీ,మనస్ఫూర్తిగా అంగీకరించారు**
**రాష్ట్ర ప్రభుత్వం కరుణించిన ఇంత రాద్ధాంతం ఎందుకు**
**పాలకమండలి సభ్యులు మా సమస్యకు పరిష్కారం చూపాలి**
**సంవత్సరాలుగా కాలయాపనమానసిక ఒత్తిళ్లకు దారితీస్తుంది**
**కమిటీ పేరు చెప్పి మా ప్రాణాలు తోడేస్తారా**
**కేయూలో అసాధ్యమైన పనులన్నీ సాధ్యమైపోతున్నాయి**
**మా జీవితాలతో రాజకీయ చెలగాటలాడుతున్న సార్లు ఎవరు**
**వీసీ రిజిస్ట్రార్లను తప్పుదోవ పట్టిస్తున్న పెద్దమనుషులు ఎవరు**
**డిసెంబర్‌లో సానుకూల సంకేతాలు... మార్చిలో మౌనం ఎందుకు?**
**ఇకనైనా మాకు న్యాయం చేయండి మా జీవితాలను ఆగం చేయకండి**
**ఉన్నతమైన పరిజ్ఞానం కలిగిన వీసీని పక్కదారి పట్టిస్తున్న సార్లు**
**కాకతీయ విశ్వవిద్యాలయంలో పిహెచ్డి. ప్రవేశాలపై పెరుగుతున్న సందేహాలు**

**కాకతీయ యూనివర్సిటీ / జై భీమ్ న్యూస్ :**

కాకతీయ విశ్వవిద్యాలయం లో 2021--22 విద్యాసంవత్సరానికి సంబంధించిన పీహెచ్‌డీ ప్రవేశాల వ్యవహారం రోజు రోజుకూ క్లిష్టతరమవుతోంది. ఇప్పటికే అన్ని స్థాయిల్లో చర్చించబడి, అనుమతులు పొందిన అంశం అమలు దశలో నిలిచిపోవడం మాత్రమే కాకుండా, పాలకమండలి సమావేశాల్లోనూ అస్పష్టత నెలకొనడం విద్యార్థుల్లో తీవ్ర ఆందోళనకు దారితీస్తోంది. 2025 డిసెంబర్ 30న జరిగిన పాలకమండలి సమావేశంలో ఉన్నత విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పీహెచ్‌డీ ప్రవేశాల అంశంపై సానుకూలంగా స్పందించినట్లు విశ్వసనీయ వర్గాలు తెలియజేస్తున్నాయి. ఆ సమావేశం అనంతరం సమస్యకు పరిష్కారం లభిస్తుందనే ఆశతో 33 మంది అభ్యర్థులు ఎదురుచూశారు. ఈ అంశం ఇప్పటికే , డీన్స్ కమిటీ, అలాగే విశ్వవిద్యాలయ స్థాయిలో ఆమోదం పొందిన విషయం కావడం గమనార్హం. అయితే, ఆ సానుకూల సంకేతాల తర్వాత కూడా పరిస్థితుల్లో ఎటువంటి మార్పు కనిపించలేదు. కమిటీల పేరుతో ఫైళ్లు ముందుకు సాగుతున్నాయనే కారణాలతో ప్రక్రియను పదేపదే వాయిదా వేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒకసారి నిర్ణయం తీసుకున్న తర్వాత దాని అమలు జరగకపోవడం, ముఖ్యంగా విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన అంశంలో ఆలస్యం చేయడం పరిపాలనా వ్యవస్థపై నమ్మకాన్ని దెబ్బతీస్తోంది. 2026 మార్చి 26న జరిగిన పాలకమండలి సమావేశంలో ఈ పీహెచ్‌డీ అంశం ప్రస్తావనకే రాకపోవడం మరింత అనుమానాలకు తావిస్తోంది. వివిధ పరిపాలనా కారణాలను చూపిస్తూ ఈ విషయాన్ని పక్కన పెట్టినట్లు సమాచారం. డిసెంబర్‌లో సానుకూలంగా చర్చించిన అంశం కేవలం మూడు నెలల్లోనే ఎందుకు పక్కన పడింది? ఈ మార్పు వెనుక అసలు కారణం ఏమిటి? అనే ప్రశ్నలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. ఇప్పటికే సంబంధిత అధికార సంస్థలు ఈ 33 మంది అభ్యర్థులకు సూపర్ న్యూమరరీ సీట్లు కేటాయించేందుకు ఆమోదం తెలిపాయి. అయినప్పటికీ అమలు దశలో ఇంత ఆలస్యం జరగడం సహజంగానే అనుమానాలను రేకెత్తిస్తోంది. ఇది కేవలం పరిపాలనా ప్రక్రియలో భాగమా? లేక నిర్ణయాన్ని ఉద్దేశపూర్వకంగా వాయిదా వేస్తున్నారా? అనే సందేహం విద్యార్థుల్లో పెరుగుతోంది. ఈ పరిస్థితుల ప్రభావం నేరుగా విద్యార్థులపై పడుతోంది. ఇప్పటికే సంవత్సరాలుగా నిరీక్షణలో ఉన్న అభ్యర్థులు తమ పరిశోధనా ప్రస్థానాన్ని ప్రారంభించలేక తీవ్ర నిరాశకు గురవుతున్నారు. పరిశోధకులుగా ఎదగాలనే వారి ఆశలు ప్రతి సమావేశం తర్వాత పెరుగుతున్నప్పటికీ, అమలు లోపంతో మళ్లీ నిరాశలోకి జారిపోతున్నాయి. విద్యార్థులు పలుమార్లు వైస్ చాన్సలర్ కార్యాలయం, ఉన్నత విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కార్యాలయాలను సంప్రదించినప్పటికీ, సమస్యకు స్పష్టమైన పరిష్కారం లభించలేదని పేర్కొంటున్నారు. "మేము కోరేది కొత్త అవకాశం కాదు... ఇప్పటికే ఆమోదం పొందిన మా హక్కు మాత్రమే" అని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయినప్పటికీ, కమిటీల పేరుతో ఆలస్యం కొనసాగుతుండటం వారికి మానసిక ఒత్తిడిని పెంచుతోంది. ఒకసారి పాలకమండలిలో సానుకూలంగా చర్చించిన అంశాన్ని తదుపరి సమావేశంలో ప్రస్తావించకపోవడం పరిపాలనా పారదర్శకతపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. ఇది నిర్ణయ ప్రక్రియలో స్పష్టత లోపాన్ని సూచిస్తుందని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. కాకతీయ విశ్వవిద్యాలయ పరిపాలన వెంటనే స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది. డిసెంబర్ 30న ఇచ్చిన హామీలు ఎందుకు అమలు కాలేదు? మార్చి 26 సమావేశంలో ఈ అంశం ఎందుకు చర్చకు రాలేదు? అనే ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. ఇప్పటికైనా ఆలస్యం చేయకుండా, ఇప్పటికే ఆమోదించబడిన 33 మంది పీహెచ్‌డీ అభ్యర్థులకు సూపర్ న్యూమరరీ సీట్లు తక్షణమే కేటాయించడం ద్వారా సమస్యకు ముగింపు పలకాలని విద్యార్థులు, విద్యావేత్తలు కోరుతున్నారు. లేనిపక్షంలో ఇది కేవలం పరిపాలనా సమస్యగానే కాకుండా, విద్యార్థుల హక్కుల కోసం పెద్ద స్థాయి ఉద్యమంగా మారే అవకాశముంది.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# ఘనంగా రాములోరి కళ్యాణ మహోత్సవం



**ఐనవోలు : (జై భీమ్ న్యూస్)**

మండల కేంద్రంలో శ్రీ రామనవమి పండుగ సందర్భంగా శ్రీ మల్లికార్జునస్వామి దేవస్థాన ఉప ఆలయమైన గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు.శ్రీ మల్లికార్జున స్వామి ఆలయం నుండి దేవాలయ అర్చకులు శ్రీ స్వామి వారికి అమ్మ వారికి పట్టు వస్త్రాలు తీసుకొని రాగ, శ్రీ సీత రామ,లక్ష్మణ్ హనుమాన్ ఉత్సవ మూర్తులను మార్నేని రవీందర్ రావు ఇంటి నుండి గ్రామ సర్పంచ్ గడ్డం రఘువంశీ దంపతులు, తీసుకువచ్చి గ్రామంలోని భక్త జన సందోహం నడుమ దేవాలయ ఉప ప్రధానార్చకులు పాతర్లపాటి రవీందర్, ముఖ్య అర్చకులు పాతర్లపాటి శ్రీనివాస్ ఐనవోలు మధుకర్ శర్మ వేదపండితులు విక్రాంత్ వినాయక్ జోషి అర్చకులు పాతర్లపాటి నరేష్ శర్మ ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు.అనంతరం గ్రామ సర్పంచ్ సహకారంతో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు దంపతులు, గ్రామ సర్పంచ్ గడ్డం రఘువంశీ దంపతులు,ఉప సర్పంచ్ బరిగెల భాస్కర్, దేవాలయ మాజీ చైర్మన్ మునిగాల సంపత్ కుమార్ దంపతులు, ధర్మకర్తల మండలి సభ్యులు,మాజీ సర్పంచులు సురేష్,కుమారస్వామి మాజీ ఎంపీటీసీ జ్యోతి రాజి రెడ్డి, మరియు దేవాలయ అర్చక సిబ్బంది పాల్గొన్నారు.

# ఖిలా వరంగల్ డిటిఎఫ్ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

### అధ్యక్ష, కార్యదర్శిలుగా బస్కే రాజు వీరభద్రం



**వరంగల్, 26 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

ఖిలా వరంగల్ డిటిఎఫ్ సంఘం ఆధ్వర్యంలో కరీమాబాద్‌లోని బాంబే రైస్ మిల్ స్కూల్లో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘం ప్రస్తుత కార్యక్రమాలు, భవిష్యత్ ప్రణాళికలపై విస్తృతంగా చర్చించారు. అనంతరం సంఘానికి నూతన కార్యవర్గ కమిటీని ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా బస్కే రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా వీరభద్రం, ఉపాధ్యక్షులుగా ఎండి అహ్మద్ ఖాన్, నుస్రత్ సబిహ ఎన్నికయ్యారు. కార్యదర్శులుగా ఎండి షాబుద్దీన్, రాజమౌళి, రాణి బాధ్యతలు చేపట్టారు. జిల్లా కౌన్సిలర్లుగా గోవిందరావు, సుభద్ర, వై అశోక్, రాజ్‌కుమార్ ఎంపికయ్యారు. ఈ ఎన్నికల ప్రక్రియను ఎం. నరసింహులు ఎన్నికల పరిశీలన అధికారిగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ, ప్రస్తుత విద్యా విధానంలో అనేక సమస్యలు ఉన్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా పేద కుటుంబాల పిల్లలే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్నారని, వారికి నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు కార్యదక్షతతో, వృత్తి నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. అలాగే ఉపాధ్యాయులకు రావలసిన పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

# చమురు ధరల తగ్గింపు కంపెనీలకే

### వినియోగదారులకు కాదు: కేంద్రం స్పష్టత



**హైద్రాబాద్, 27 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

దేశంలో పెట్రోల్, డీజిల్ ధరల విషయంలో వాహనదారులకు ఎలాంటి ఊరట లభించలేదు. కేంద్ర ప్రభుత్వం లీటర్‌కు రూ.10 చొప్పున ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించినప్పటికీ, ఈ తగ్గింపు ప్రయోజనం నేరుగా వినియోగదారులకు చేరదని స్పష్టం చేసింది. రిటైల్ ధరలు యథాతథంగా కొనసాగనున్నాయి. కేంద్ర పెట్రోలియం మంత్రిత్వ శాఖ తెలిపిన ప్రకారం, ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ సంస్థలు భారీ నష్టాలను ఎదుర్కొంటున్నాయి. ఇండియన్ ఆయిల్, భారత్ పెట్రోలియం, హిందుస్థాన్ పెట్రోలియం వంటి సంస్థలు ప్రస్తుతం లీటర్ పెట్రోల్‌పై సుమారు రూ.26, డీజిల్‌పై రూ.81.90 వరకు నష్టపోతున్నాయి. మొత్తంగా ఈ సంస్థలు రోజుకు సుమారు రూ.2,400 కోట్ల నష్టాన్ని భరిస్తున్నట్లు వెల్లడించింది. ఈ నేపథ్యంలో ఎక్సైజ్ సుంకం తగ్గింపుతో వచ్చిన ప్రయోజనం కంపెనీల నష్టాలను కొంతవరకు భర్తీ చేయడానికే ఉపయోగపడుతుందని కేంద్రం పేర్కొంది. దీంతో ఇంధన సరఫరాలో అంతరాయం కలగకుండా చూడవచ్చని అధికారులు తెలిపారు. అంతర్జాతీయ పరిస్థితుల ప్రభావంతో ముడి చమురు ధరలు భారీగా పెరిగాయి. గత నెల రోజుల్లోనే బ్యారెల్ ధర 70 డాలర్ల నుంచి 122 డాలర్లకు పెరిగింది. ఇది దాదాపు 75 శాతం పెరుగుదలగా పేర్కొనబడింది. ప్రపంచంలోని అనేక దేశాల్లో ఇంధన ధరలు 20% నుంచి 50% వరకు పెరిగినా, భారత్‌లో మాత్రం ధరలను స్థిరంగా ఉంచినట్లు కేంద్రం తెలిపింది. కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి మాట్లాడుతూ, సామాన్య ప్రజలపై భారం పడకుండా ప్రభుత్వం తన ఆదాయాన్ని వదులుకుని ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఇదే సమయంలో, డీజిల్ ఎగుమతులపై కొత్త సుంకాన్ని విధించినట్లు కేంద్రం ప్రకటించింది. అంతర్జాతీయ మార్కెట్లో ధరలు పెరిగిన నేపథ్యంలో, ఎగుమతులను నియంత్రించి దేశీయ అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వడం లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించింది. ప్రపంచ ఇంధన పరిస్థితులను నిరంతరం గమనిస్తూ, దేశంలో సరఫరా మరియు ధరల స్థిరత్వాన్ని కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది.

# డబ్బు సంపాదించి చూడు..




### అవమానించిన వాళ్లే అతుక్కుపోతారు

ప్రతి మనిషి జీవితంలో ఒక దశలో తాను ఎవరికో ఒక్కరికైనా తక్కువగా కనిపించిన క్షణాలు తప్పవు.

"నీకు డబ్బు లేదా?", "నీలాంటి వాళ్లతో టైమ్ వేస్ట్!" అనే మాటలు చెవుల్లో వినిపిస్తాయి... నేరుగా హృదయాన్ని గుచ్చుతాయి. ఆ క్షణాల్లో మనలో పుట్టేది కోపం కాదు, ప్రతీకారం కాదు---ఒక ప్రతిజ్ఞ. "ఒక రోజు నేను ఎవరో చూపిస్తా!" అనే మౌన సంకల్పమే మన ప్రయాణానికి అసలైన ఇంధనం.

**డబ్బు అంటే కేవలం కరెన్సీ కాదు**

డబ్బు కేవలం కాగితపు నోట్ల గుట్ట కాదు. అది మన కష్టం, పట్టుదల, ప్రతిభ, సమయానికి ఇచ్చిన విలువకు ప్రతీక. గౌరవం డబ్బు వల్ల రాదు... కానీ నిజం ఏమిటంటే ఈ ప్రపంచం మన మనసును చూసే ముందు మన స్థాయిని చూస్తుంది.

**ఎవరో చెప్పినట్టు**

"ప్రపంచం మన బాధను గుర్తించకపోవచ్చు... కానీ మన విజయాన్ని మాత్రం ఎప్పటికీ మర్చిపోదు."

**చరిత్ర చెబుతున్న నిజాలు**

ప్రపంచ చరిత్రలోనే కాదు, మన దేశంలో కూడా అవమానాలను విజయంగా మార్చుకున్న ఎన్నో కథలు ఉన్నాయి. "నీవు క్రియేటివ్ కాదు" అని ఉద్యోగం నుంచి తీసేశారు. కానీ అదే వ్యక్తి ప్రపంచానికి కలల ప్రపంచాన్ని చూపించాడు. "మేధస్సు తక్కువ" అని పాఠశాలే తిరస్కరించింది. కానీ ఆయన చీకటిని వెలుగుతో నింపాడు. మన దేశంలో కూడ అటువంటి మహానుభావులు సున్నా నుంచి మొదలుపెట్టి ప్రపంచానికి స్ఫూర్తిగా నిలిచారు. ఒకప్పుడు వారిని ఎగతాళి చేసిన వారే... తర్వాత వారి కథలను "సక్సెస్ స్టోరీలు"గా చెప్పుకున్నారు.

**నేటి సమాజం -- విజయమే గుర్తింపు**

ఇప్పటి డిజిటల్ యుగంలో డబ్బు ఉన్నవాడు "జీనియస్", లేనివాడు "వేస్ట్" అనే ట్యాగ్ పెట్టడం సాధారణమైపోయింది. ఒక స్టార్టప్ మొదలుపెట్టిన యువకుడిని మొదట ఎవరూ పట్టించుకోరు. కానీ అదే ఐడియా విజయవంతమైతే అదే వాళ్లు ఇన్వెస్టర్లు, ఫాలోవర్లు, ఫ్రెండ్స్ అవుతారు. ఒక గాయకుడు, రచయిత, నటుడు మొదట ఎవరికీ కనిపించడు. కానీ ఒక్కసారి పేరు వచ్చిన తర్వాత అదే వేదికపై వేల మంది టికెట్లు కొనుగోలు చేసి నిలబడతారు. ఇదే ప్రపంచం... విజయం వచ్చిన తర్వాతే గుర్తింపు.

**డబ్బు మన చేతిలో ఉండాలి... మన మనసులో కాదు**

డబ్బు సంపాదించడం తప్పు కాదు. అది మన ఆత్మగౌరవానికి రక్షణ కవచం. కానీ అది మనల్ని నడిపించకూడదు.. మనమే దాన్ని నడిపించాలి. డబ్బు మన చేతిలో ఉండాలి... మన మనసులో కాదు. డబ్బు మనల్ని పెద్దవాళ్లుగా చేయాలి... కానీ అహంకారులుగా కాదు. నిజమైన విజయం అంటే మనల్ని అవమానించిన వారిని కింద చూపడం కాదు. వారిని క్షమించి, మన మార్గంలో ముందుకు సాగడం.

**యువతకు సందేశం**

అవమానం ఓ గాయం కాదు... అది ఒక గుర్తు. నీ లోపల ఉన్న శక్తిని గుర్తు చేసే మంట. ఎవరైనా నిన్ను తక్కువగా చూసారా? ఏడవకు... నిర్ణయం తీసుకో.

వాళ్లు వేసిన మాటలే నీలో అగ్నిగా మారాలి. సంపాదించి చూపించు... కానీ మనసును కోల్పోకు. గౌరవం సంపాదించు... కానీ వినయాన్ని వదలొద్దు.

**ఒక రోజు నువ్వు ఎదిగితే...**

నిన్ను అవమానించిన వాళ్లే నీ దగ్గర నిలబడతారు. అప్పుడు నీ గొప్పతనం వాళ్లను క్షమించడంలో ఉంటుంది.



- హన్మకొండ శ్రీకాంత్,
జై భీమ్ రిపోర్టర్

# ఉస్మానియా బిస్కెట్ల తయారీలో విషరసాయనాల వాడకం





### హైదరాబాద్ అంబర్‌పేట్‌లో ఫ్యాక్టరీపై పోలీసుల దాడి సంచలన విషయాలు వెలుగులోకి

**హైద్రాబాద్, 27 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

నగరంలోని అంబర్‌పేట్ ప్రాంతంలో ఉస్మానియా బిస్కెట్లు తయారు చేస్తున్న ఓ ఫ్యాక్టరీపై పోలీసులు, ఆహార భద్రతా అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ఈ దాడిలో బిస్కెట్ల తయారీలో తీవ్రమైన అక్రమాలు జరుగుతున్నట్లు గుర్తించి అధికారులు షాక్‌కు గురయ్యారు. దాడుల సందర్భంగా బిస్కెట్లకు ఆకర్షణీయమైన రంగు ఇవ్వడానికి అనుమతించని, ప్రాణాంతక రసాయనాలను ఉపయోగిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. అంతేకాకుండా, తక్కువ ఖర్చుతో తయారీ కోసం కుళ్ళిపోయిన, పాడైన గుడ్లను వినియోగిస్తున్నట్లు ఆధారాలతో సహా బయటపడింది. ఫ్యాక్టరీలో పరిశుభ్రత పరిస్థితులు అత్యంత దారుణంగా ఉన్నాయని అధికారులు తెలిపారు. తయారీ ప్రదేశంలో ఎక్కడ చూసినా మురికి పేరుకుపోయి, ఈగలు గుంపులుగా తిరుగుతున్న పరిస్థితుల్లోనే బిస్కెట్ల తయారీ జరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ఈ ఘటనపై అధికారులు ఫ్యాక్టరీ యజమానిపై కేసు నమోదు చేసి, ఫ్యాక్టరీని తాత్కాలికంగా సీజ్ చేసినట్లు సమాచారం. సేకరించిన నమూనాలను పరీక్షల కోసం ప్రయోగశాలలకు పంపినట్లు వెల్లడించారు. ఈ నేపథ్యంలో ప్రజలు ఆహార పదార్థాలు కొనుగోలు చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, నాణ్యత లేని ఉత్పత్తులను ఉపయోగించవద్దని ఆహార భద్రతా అధికారులు సూచించారు. నగరంలో ఇలాంటి అక్రమాలపై మరిన్ని దాడులు కొనసాగనున్నట్లు అధికారులు తెలిపారు.

## ప్రభాస్ సినిమాలో రోల్.. విమర్శలపై స్పష్టత ఇచ్చిన నటి రాశి

ప్రభాస్ సినిమాలో నటించడంపై తాను చేసిన వ్యాఖ్యల గురించి సోషల్ మీడియాలో వస్తున్న విమర్శలపై సీనియర్ నటి రాశి స్పందించారు. ప్రభాస్‌కు తల్లి పాత్రలో తప్ప మరే ఇతర పాత్రలోనైనా నటించడానికి సిద్ధమేనని, సోదరి పాత్ర చేయనని తాను చెప్పలేదని స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లో జరిగిన 'అనుమాన పక్షి' సినిమా ఈవెంట్‌లో ఆమె ఈ విషయంపై మాట్లాడారు. ఇటీవల ఓ పాడ్‌కాస్ట్‌లో ప్రభాస్ అంటే ఇష్టమని, కానీ ఆయనకు తల్లిగా మాత్రం నటించనని రాశి చెప్పిన విషయం తెలిసిందే. ఈ వ్యాఖ్యలపై నెటిజన్లు రకరకాలుగా స్పందించడంతో ఆమె ఈ వివరణ ఇచ్చారు. ప్రభాస్ సినిమాలకు గతంలో డబ్బింగ్ చెప్పినా, ఆయన్ను కలవలేకపోయానని కూడా ఆమె గతంలో పేర్కొన్నారు. 'డీజే టిల్లు' ఫేమ్ విమల్ కృష్ణ దర్శకత్వంలో రాగ్ మయూర్ హీరోగా 'అనుమాన పక్షి' తెరకెక్కింది. ఈ చిత్రంలో తన పాత్ర గురించి వినగానే ఎలాంటి సందేహం లేకుండా ఒప్పుకున్నానని రాశి తెలిపారు. హీరోయిన్‌గా 148 సినిమాలు చేశానని, ఆ అనుభవంతో ఈ చిత్రం కచ్చితంగా విజయం సాధిస్తుంది ధీమాగా చెబుతున్నానన్నారు.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV సామాన్యుడి ఆయుధంగా

# వర్ధన్నపేట మార్కెట్ లో మక్కల కొనుగోలు కేంద్రం ప్రారంభం

**రైతులకు మద్దతుగా కాంగ్రెస్ ప్రభుత్వం.**
**క్వింటాలుకు రూ.2400 ధర: ఎమ్మెల్యే నాగరాజు.**

**మార్చి 27 జైభీమ్ ప్రతినిధి: (వరంగల్ /వర్ధన్నపేట)**

వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం, వర్ధన్నపేట మండలంలోని వర్ధన్నపేట (ఇల్లంద) వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మక్కల కొనుగోలు కేంద్రాన్ని ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో మక్కలకు సరైన మద్దతు ధర అందలేదని విమర్శించారు. రైతులు తమ పంటను పౌల్ట్రీ ఫారాలకు తక్కువ ధరకే విక్రయించాల్సి వచ్చేదని పేర్కొన్నారు.ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తోందని తెలిపారు. వరి పండించిన రైతులకు మద్దతు ధరతో పాటు సన్నాలకు క్వింటాలుకు రూ.500 బోనస్ అందిస్తున్నామని, అలాగే మక్కలకు క్వింటాలుకు రూ.2400 మద్దతు ధరతో ప్రభుత్వం స్వయంగా కొనుగోలు చేస్తోందని వెల్లడించారు.దేశంలోనే ఇలాంటి విధంగా రైతులకు అదనపు ప్రోత్సాహకాలు ఇవ్వడం అరుదని, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కూడా ఈ విధానం లేదని అన్నారు. దీంతో రాష్ట్రంలో రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వంపై విశ్వాసం పెరిగిందని తెలిపారు. గతంలో రైతులు పంట పండించడానికే భయపడే పరిస్థితులు ఉండేవని, పంట కొనుగోలు జరుగుతుందో లేదో అనుమానంతో ఉండేవారని గుర్తుచేశారు. ప్రస్తుతం రైతు ఏ పంట పండించినా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందనే భరోసా ఏర్పడిందని అన్నారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యం, ఇల్లంద సర్పంచ్ బేతి సాంబయ్య, సీఈఓ వెంకన్న, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ కొదగని రాజేష్ కన్నా, మార్కెట్ డైరెక్టర్ మల్యాల దేవేందర్, ఎస్సీ సెల్ జిల్లా నాయకుడు తుళ్ల రవి, అంబేద్కర్ నగర్ సర్పంచ్ చిట్టూరి రాజు, కట్కూరి స్వామి, మరుపట్ల సాయికుమార్, గుంటి కుమారస్వామి, కర్ర శ్రీనివాస్ రెడ్డి, గూగులోతు కిషన్ నాయక్, అడ్డగట్ల రాములు తదితరులు పాల్గొన్నారు.




# రోడ్డు భద్రతపై అవగాహనతో ప్రమాదాల నివారణ సాధ్యం

**జిల్లా కలెక్టర్ డా. సత్య శారద**




**వరంగల్, 27 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

వరంగల్ జిల్లా జక్కలోద్ధి గ్రామంలోని టీజీఎంఆర్ఈఐఎస్ పాఠశాలలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శుక్రవారం నిర్వహించిన రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. సత్య శారద పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రోడ్డు భద్రతపై సమగ్ర అవగాహన కల్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ, రోడ్డు నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. హెల్మెట్ ధరించడం, సీటు బెల్ట్ వినియోగం, పాదచారుల భద్రత, ట్రాఫిక్ సిగ్నల్స్‌ను పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. చిన్న వయస్సులోనే ఈ అలవాట్లు పెంపొందించుకోవడం ద్వారా భవిష్యత్తులో సురక్షిత సమాజ నిర్మాణానికి తోడ్పడుతుందని చెప్పారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కంప్లైంట్ బాక్స్‌ను పరిశీలించిన కలెక్టర్, అవసరమైతే అదనంగా కంప్లైంట్ బాక్సలు ఏర్పాటు చేయాలని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారిని ఆదేశించారు. విద్యార్థులు తమ సమస్యలను స్వేచ్ఛగా తెలియజేయడానికి ఈ వ్యవస్థ ఉపయోగపడుతుందని అన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని రోడ్డు భద్రతపై విలువైన సూచనలు తెలుసుకున్నారు. అనంతరం ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటిస్తూ రోడ్డు భద్రతను ప్రోత్సహిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సంధ్యా రాణి, ఆర్డీవో వరంగల్ సుమ, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి రమేష్, జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు, డీబీసీడీఓ పుష్పలత, డీఎస్సీడీఓ భాగ్యలక్ష్మి, డీఎస్సిడిఓ, ఎంవీఐ జయపాల్ రెడ్డి, మమ్నూర్ ఎస్ఐ శ్రీకాంత్, తహసీల్దార్ ఇక్బాల్, ప్రిన్సిపల్ బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామాలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ దంపతులు




**హన్మకొండ, 17 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని హనుమకొండలో భక్తి శ్రద్ధల మధ్య వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ దంపతులు, ఎన్పిడీసీఎల్ సిఎండీ వరుణ్ రెడ్డితో కలిసి రెవెన్యూ కాలనీలోని శ్రీరామాలయాన్ని సందర్శించారు. ఆలయంలో శ్రీ సీతారామచంద్రస్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదమంత్రాల నడుమ జరిగిన ఈ పూజల్లో పాల్గొన్న కలెక్టర్ దంపతులు ప్రజల సంక్షేమం, శాంతి, సౌభ్రాతృత్వం కోసం ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ, శ్రీరామనవమి పండుగ మనకు ధర్మం, న్యాయం, సత్యనిష్ఠ వంటి విలువలను గుర్తుచేస్తుందని తెలిపారు. భగవాన్ శ్రీరాముని ఆదర్శాలను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఆచరించాలని సూచించారు. సమాజంలో పరస్పర గౌరవం, ఐక్యత, సౌహార్దత పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. పండుగ సందర్భంగా ఆలయానికి భారీగా తరలివచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. స్వచ్ఛత, భద్రత, తాగునీటి వంటి మౌలిక సదుపాయాలను సమకూర్చినట్లు వివరించారు. భక్తులు భక్తి భావంతో, క్రమశిక్షణతో పూజల్లో పాల్గొని పండుగను ఆధ్యాత్మికంగా జరుపుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అధికారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# "వేగం కన్నా ప్రాణం ముఖ్యం" రాయపర్తిలో 'అరైవ్ అలైవ్' అవగాహన కార్యక్రమం

**-హెల్మెట్ తప్పనిసరి వాడాలి.**
**-డ్రంక్ అండ్ డ్రైవ్‌పై కఠిన చర్యలు.**
**-ఎస్ఐ ముత్యం రాజేందర్ హెచ్చరిక.**




**మార్చి 27 జైభీమ్ ప్రతినిది: (వరంగల్ /రాయపర్తి)**

వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్ఐ ముత్యం రాజేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించి వాహనదారులు, విద్యార్థులకు కీలక సూచనలు చేశారు. ప్రస్తుతం అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్ కారణంగా అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, కుటుంబాలు నష్టపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అది ప్రాణ రక్షణ కవచమని స్పష్టం చేశారు. "వేగం కన్నా ప్రాణం ముఖ్యం" అని పేర్కొంటూ నిర్ణీత వేగ పరిమితుల్లోనే వాహనాలు నడపాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం ప్రమాదాలకు దారితీస్తుందని, దానిని పూర్తిగా నివారించాలని సూచించారు. ప్రత్యేకంగా తల్లిదండ్రులను ఉద్దేశించి చిన్న వయస్సు పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని విజ్ఞప్తి చేశారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, స్థానిక యువత, వాహనదారులు పాల్గొని రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించుకున్నారు. 'అరైవ్ అలైవ్' లక్ష్యానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పోలీసులు పిలుపునిచ్చారు.

# కొత్తపెల్లి గ్రామంలో కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణం

**భక్తిశ్రద్ధలతో కళకళలాడిన కొత్తపల్లి.**
**అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవం.**
**అత్యంత భక్తిశ్రద్ధలతో స్వామి- అమ్మవార్ల వివాహ వేడుకని తిలకించిన భక్తులు.**

**మార్చి 27 జైభీమ్ ప్రతినిధి:(వరంగల్ /వర్ధన్నపేట)**



వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం కొత్తపల్లి గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయ మండపంలో శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం ఘనంగా, భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించారు. కమ్మగొని రమాదేవి, స్వామి దంపతుల ఆధ్వర్యంలో జరిగిన ఈ మహోత్సవం కన్నుల పండుగగా నిలిచింది.ప్రతి సంవత్సరం వైభవంగా నిర్వహించే ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై స్వామివారి కళ్యాణాన్ని తిలకించారు. పురోహితులు వేద మంత్రోచ్చారణల మధ్య స్వామివారి వివాహ వేడుకను శాస్త్రోక్తంగా నిర్వహించగా, భక్తులు ఆధ్యాత్మిక ఆనందంలో మునిగిపోయారు.ఈ సందర్భంగా కమ్మగొని రమాదేవి, స్వామి దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు. భక్తుల సౌకర్యార్థం సుగుణ--మల్లేష్ దంపతులు టెంటు ఏర్పాటు చేయగా, దామరగాని రమాదేవి స్వామి (డ్రైవర్) పులిహోర ప్రసాదాన్ని సమకూర్చారు. ప్రసాదం తయారీలో వారి కుటుంబ సభ్యులు సైతం చురుకుగా పాల్గొన్నారు.పూజా కార్యక్రమాల అనంతరం పురోహితులు గ్రామ ప్రజలకు ఆశీర్వచనాలు అందించి, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, అష్ట ఐశ్వర్యాలతో సుఖసంతో వర్ధిల్లాలని కోరారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ట్రస్ట్ సభ్యులు కమ్మగొని సుధాకర్ గౌడ్, కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సీతారాముల కల్యాణోత్సవం లో పాల్గొన్న రామకృష్ణ దనేశ్వర్ మమత దంపతులు

**వికారాబాద్ జిల్లా బిసి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రామకృష్ణ ధనేశ్వర్**





**వికారాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్:**

వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల వారి కళ్యాణ వేడుకల్లో పాల్గొని, స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన వికారాబాద్ జిల్లా బీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రామకృష్ణ ధనేశ్వర్ దంపతులు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొత్తపేట ఆనంద్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వర్ధన్నపేట స్మశానవాటిక అంధకారం... ప్రజల్లో భయం, అసౌకర్యం

**-లైటింగ్ లేక రాత్రివేళల్లో తీవ్ర ఇబ్బందులు**
**-భద్రతా సౌకర్యాల లేమితో ఆందోళన**
**-మున్సిపాలిటీ అధికారులు తక్షణమే స్పందించాలని ప్రజల డిమాండ్.**

**మార్చి 27 జైభీమ్ ప్రతినిధి:** (వరంగల్ /వర్ధన్నపేట)

వర్ధన్నపేట పట్టణంలోని స్మశానవాటిక ప్రస్తుతం పూర్తిగా అంధకారంలో మునిగిపోయి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. అక్కడ సరైన వీధి దీపాలు లేకపోవడంతో రాత్రి సమయంలో అంత్యక్రియలకు వచ్చే కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.ఇక భద్రతా సౌకర్యాల లేమి కారణంగా భయం కూడా నెలకొంది. స్మశానవాటిక వంటి భావోద్వేగాలకు సంబంధించిన ప్రదేశంలో ఈ విధమైన నిర్లక్ష్యం ఉండడం పట్ల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుతం అక్కడ శుభ్రతా పరిస్థితులు కూడా ఆశాజనకంగా లేవని స్థానికులు పేర్కొంటున్నారు. కనీసం తాగునీటి సౌకర్యం లేకపోవడం మరింత ఇబ్బందులను కలిగిస్తోంది.కాబట్టి సంబంధిత మున్సిపాలిటీ అధికారులు స్మశానవాటికలో తక్షణమే వీధి దీపాలు ఏర్పాటు చేయడంతో పాటు, శుభ్రతను మెరుగుపరచడం, భద్రతా చర్యలు చేపట్టడం, తాగునీటి సౌకర్యం కల్పించడం వంటి అంశాలను అత్యవసరంగా పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.ఈ సమస్యను పాలకవర్గం అత్యంత ప్రాధాన్యంగా పరిగణించి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని వర్ధన్నపేట ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.